# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 236, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -25 - డిసెంబర్ - 2024

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ముందే నిర్ణయించారు..

### ఎన్‌హెచ్చార్సీ చీఫ్ నియామకంపై కాంగ్రెస్ ఆరోపణలు



ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందన్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే

పరస్పర సంప్రదింపులు, ఏకాభిప్రాయాన్ని విస్మరించారని మండిపాటు

## చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్

### ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది



డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు

ఒకవేళ సూర్యుడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా

## విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్..

### ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది



వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు.

ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..

గ్వాలియర్: ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని మిగతా 2లో..

## ఎన్నికల నిబంధనల్లో మార్పులు..

### సుప్రీం కోర్టులో కాంగ్రెస్ పిటిషన్



పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడి

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ పార్టీ కోర్టుకెక్కింది. ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో ఒక రూల్‌కు ఇటీవల ఈసీ సవరణ చేసింది. అయితే.. ఈ చర్యతో ఎన్నికల ప్రక్రియ సమగ్రత క్షీణిస్తోందంటూ కాంగ్రెస్ సర్వోన్నత న్యాయస్థానంలో మంగళవారం ఓ రిట్ పిటిషన్ వేసింది. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు గతంలో అనుమతి ఉండేది. మిగతా 2లో..

## భక్తులకు అలర్ట్...

## టీటీడీ కీలక నిర్ణయాలు



- తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు
- దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తాం
- తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

తిరుమల: తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

# హాలో ఆంధ్రా...

- అనకాపల్లిలో మరోసారి ప్రధాని ఆవాజ్.. ఎప్పుడంటే..?
- జనవరి ఎనిమిదిన ప్రధాని మోదీ అనకాపల్లి పర్యటన
- గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్..
- అనకాపల్లి జిల్లాలో అల్యూమినియం కొత్త ప్లాంట్ ఏర్పాటుకు కృషి
- సహా మరి కొన్ని అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి ప్రధాని మోదీ శ్రీకారం



- మూడు కేంద్రీయ విద్యాలయాలయాలు రాబతున్నాయి

న్యూఢిల్లీ,: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన దాదాపు ఖరారైంది. జనవరి ఎనిమిదిన ప్రధాని మోదీ అనకాపల్లి వస్తారని పార్లమెంటు సభ్యులు సీఎం రమేశ్ ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్.. సహా మరి కొన్ని అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. మిగతా 2లో..

## కష్టాలనేవి శాశ్వతం కావు..

# 2027 చివర్లో జమిలి ఎన్నికలు

దేశ చరితలో ఏ ఒక్కరూ చేయని మంచి పనులు చేశాం

మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని మనం మార్చాం

కోవిడ్ సమయంలో కూడా సంక్షేమాన్ని ఆపలేదు

అధికారంలో ఉన్నా, లేకపోయినా నిత్యం మనం ప్రజల కోసమే పోరాడాలి'



వైఎస్సార్ జిల్లా,: ఎన్నికలకు ముందు అలవి గాని హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా.. కడప నేతలు, కార్పొరేటర్లతో తాజా పరిణామాల పై ఆయన చర్చించారు. మిగతా 2లో..

## అంబేద్కర్‌ను మానసిక క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే



కాంగ్రెస్ పార్టీయే అవమానించిందన్న బీజేపీ ఎంపీ

ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగుపెట్టనీయలేదంటూ ఆరోపణ

రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఏపీ బీజేపీ అధ్యక్షురాలు

న్యూఢిల్లీ,: కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగారాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని, మంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలంటూ

## 2007 నాటి కేసులో విజయవాడ కోర్టుకు

## హాజరైన ఏపీ, తెలంగాణ నేతలు



ఉమ్మడి ఏపీలో 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన నేతలు

కోర్టుకు హాజరైన అచ్చెన్నాయుడు, దేవినేని ఉమ, చినరాజప్ప

తెలతంగాణ నుంచి నాగం జనార్దన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు హాజరు

అమరావతి,: ఉభయ తెలుగు రాష్ట్రాలకు

## అల్లు అర్జున్ పట్ల రేవంత్ రెడ్డి దారుణంగా వ్యవహరిస్తున్నారు



- సంధ్య ఘటనను రాజకీయాల కోసం వాడుకోవడం సరికాదన్న డీకే అరుణ
- సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలన్న బీజేపీ ఎంపీ
- అల్లు అర్జున్ పట్ల పోలీసుల తీరు సరైంది కాదన్న డీకే అరుణ

హైదరాబాద్, : సీఎం రేవంత్ రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసం అల్లు అర్జున్ పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను తన రాజకీయాల కోసం వాడుకోవడం సరికాదన్నారు. ఇక్కడ సినిమా హీరోలా? రాజకీయ నాయకులా? మిగతా 2లో..

## భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ..

# శ్యామ్ బెనెగల్: కేసీఆర్

- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్
- శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం
- భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం
- డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు



వివరాలు 2లో..

హైదరాబాద్: భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు.

1934 డిసెంబర్ 14న హైదరాబాద్‌లో జన్మించిన శ్యామ్ బెనెగల్ కొంకణీ మాట్లాడే చిత్రపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు

## చట్టం రేవంత్ రెడ్డికి చుట్టంగా మారింది



- అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారంతా రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన గూండాలే
- సిద్దిపేటలోనూ క్యాంప్ కార్యాలయంపై దాడి చేశారని ఆగ్రహం
- ఇప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్న హరీశ్ రావు
- గురుకులాల్లో విద్యార్థులు చనిపోతే స్పందించడం లేదని ఆరోపణ

హైదరాబాద్, : జుబ్లీహిల్స్‌లోని సినీ నటుడు అల్లు అర్జున్ నివాసంపై దాడి చేసిన వారంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన కాంగ్రెస్ గూండాలేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన వాళ్లే అల్లు అర్జున్ ఇంటి మీద దాడి చేశారన్నారు. అంతకుముందు సిద్దిపేటలో కూడాగూండాలతో తన క్యాంప్ కార్యాలయం మీద దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో..

# ముందే నిర్ణయించారు..

## ఎన్‌హెచ్చార్సీ చీఫ్ నియామకంపై కాంగ్రెస్ ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్చార్సీ) చైర్మన్, సభ్యుల ఎంపికపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని, ముందే నిర్ణయించి అందుకు అనుగుణంగా కసరత్తు చేపట్టారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆరోపణలు గుప్పించారు. పరస్పర సంప్రదింపులు జరపలేదని, ఏకాభిప్రాయాన్ని తీసుకోలేదని విమర్శించారు. ఎన్‌హెచ్చార్సీ చైర్మన్ పదవికి జస్టిస్ రోహింటన్ ఫాలీ నారీమన్, జస్టిస్ కుట్టియిల్ మాథ్యూ జోసెఫ్ పేర్లను రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రతిపాదించారు. అయితే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.రామసుబ్రమణియన్ ఎన్‌హెచ్చార్సీ చీఫ్‌గా ఎంపికయ్యారు. సభ్యుల స్థానానికి జస్టిస్ ఎస్ మురళీధర్, జస్టిస్ అకిల్ అబ్దుల్ హమీద్ ఖురేషీల పేర్లను సిఫార్సు చేశారు. వీరిద్దరికీ మానవ హక్కులను సమర్థించడంలో చక్కటి ట్రాక్ రికార్డులు ఉన్నాయని సూచించారు. అయినప్పటికీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని, వీరి చేరిక ఎన్‌హెచ్చార్సీలో వైవిధ్యానికి దోహదం చేస్తుందని అసమ్మతి నోట్‌లో పేర్కొన్నారు. ఎన్‌హెచ్చార్సీ చైర్మన్ నియామకంలో ప్రాంతం, మతం, కులాల సమతుల్యతను పాటించలేదని అన్నారు. ఈ మేరకు అసమ్మతి నోట్‌లో రాహుల్ గాంధీ, ఖర్గే పేర్కొన్నారు. ఇటువంటి ఎంపిక ప్రక్రియ 'ప్రభుత్వ తోసిపుచ్చే విధానాన్ని' స్పష్టం చేస్తోందని ఆరోపించారు.

# చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్

## ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక .. సూర్యడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్ధాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు. 6 లక్షల 92 వేల కిలోమీటర్ల వేగంతో పార్కర్ ప్రోబ్ ప్రయాణిస్తోంది. సూర్యుడి కరోనాకు సమీపంగా వెళ్తున్న సమయంలో.. పార్కర్ ప్రోబ్ మెషిన్ సుమారు 982 డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకోవాల్సి ఉంటుంది. 2018లో పార్కర్‌ను తొలిసారి ప్రయోగించారు. ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది. సుమారు 4.5 ఇంచుల కార్బన్ కంపోజిట్ షీల్డ్ ఉన్న పార్కర్ స్పేస్‌క్రాఫ్ట్.. చాలా వేగంగా కరోనాను తాకి మళ్లీ బయటి వాతావరణంలోకి రానున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కరోనా చాలా వేడిగా ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకు అక్కడ వాతావరణం అలా ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఖగోళశాస్త్రవేత్త డాక్టర్ జెన్నిఫర్ మిల్లార్డ్ తెలిపారు. సూర్యుడి కేంద్రానికి 6.1 మిలియన్ల కిలోమీటర్ల దూరం నుంచి పార్కర్ ప్రయాణించనున్నది.

# అల్లు అర్జున్ పట్ల రేవంత్ రెడ్డి దారుణంగా వ్యవహరిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను తన రాజకీయాల కోసం వాడుకోవడం సరికాదన్నారు. ఇక్కడ సినిమా హీరోలా? రాజకీయ నాయకులా? మరొకరా? అనే విషయం పక్కన పెడితే రాజకీయాలు చేయవద్దన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్, ఆయన కుటుంబాన్ని ఇబ్బందిపెట్టడం, ఇంటిపై దాడి... ఇవన్నీ కక్ష సాధింపు చర్యలేనని మండిపడ్డారు. ఆమె కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ... సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు. రేవతి మరణం బాధాకరమన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్, మజ్లిస్ ఒకటేనని అసెంబ్లీ జరుగుతున్న తీరును చూసిన ఎవరికైనా అర్థమవుతుందన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై మజ్లిస్ పార్టీతో ప్రశ్న అడిగించుకొని... రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చినట్లుగా ఉందన్నారు. అల్లు అర్జున్ పట్ల పోలీసుల తీరు సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి వ్యవహారాలను రాజకీయం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు గాడి తప్పాయన్నారు.

# చట్టం రేవంత్ రెడ్డికి చుట్టంగా మారింది

మొదటి పేజీ తరువాయి

అంతకుముందు సిద్దిపేటలో కూడా గూండాలతో తన క్యాంప్ కార్యాలయం మీద దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి కేసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, అందరూ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. అల్లు అర్జున్ కేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి చూపుతున్న ఆసక్తి అన్ని వర్గాల మీద కూడా చూపించాలన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అదే సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకులాలు, హాస్టళ్లలో 50 మందికి పైగా పిల్లలు చనిపోతే ఇంతవరకు స్పందించలేదన్నారు. ఆ పిల్లల ప్రాణాలకు విలువలేదా? అని నిలదీశారు. నీ తమ్ముడి అరాచకాల వల్ల చనిపోతున్నానంటూ రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకుంటే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపించారు. ఇంతవరకు సీఎం తన తమ్ముడిని అరెస్ట్ చేయలేదన్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని, కానీ రేవంత్ రెడ్డికి చుట్టంగా మారిందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తోందన్నారు. భౌతిక దాడుల ద్వారా ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తూ, తద్వారా ప్రశ్నించకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి సంస్కృతి తెలంగాణలో ఎప్పుడూ లేదన్నారు. రాయలసీమ తరహా ఫ్యాక్షనిస్ట్ సంస్కృతిని తెలంగాణలో తెచ్చి లా అండ్ ఆర్డర్‌ను రేవంత్ రెడ్డి కుప్పకూల్చుతున్నాడని ఆరోపించారు. ఈ సంస్కృతిని తెలంగాణ సమాజం హర్షించదన్నారు.

# ఎన్నికల నిబంధనల్లో మార్పులు..

## సుప్రీం కోర్టులో కాంగ్రెస్ పిటిషన్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు గతంలో అనుమతి ఉండేది. అయితే ఈసీ ఈ మధ్యే ఈ రూల్‌కు సవరణ చేసింది. కొత్త రూల్ ప్రకారం.. ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. కొత్త సవరణతో ఎలక్ట్రానిక్ రికార్డులు మినహా ఇతర పత్రాలు, డాక్యుమెంట్లు తనిఖీకి అందుబాటులో ఉంటాయి. పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడించాయి. పైగా ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని స్పష్టత ఇచ్చింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకే.. ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ సవరణకు ఓ కోర్టు కేసు కారణమని ఈసీతోపాటు న్యాయశాఖ వేర్వేరుగా గత శుక్రవారం వివరణ ఇచ్చాయి. ఇక.. అయితే ఈ పరిణామంపై కాంగ్రెస్ మండిపడింది. ఎన్నికల్లో పారదర్శకతకు ఇది విఘాతమని స్పష్టం చేసింది. ఎన్నికల నిబంధనను మార్చడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పారదర్శకతకు ఈసీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించింది. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని ఇంతకు ముందే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పష్టం చేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ.. అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ చేయడం విడ్డూరమని ఆ సందర్భంలో ఆయన వ్యాఖ్యానించారు.

# భక్తులకు అలర్ట్... టీటీడీ కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బంది నియమిస్తున్నట్లు ప్రకటించారు.. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

# విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్..

మొదటి పేజీ తరువాయి

గ్వాలియర్: ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది. ఎస్‌ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.



**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**


ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..**

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

# భారతమాత కన్న తెలంగాణ ముద్దుబిడ్డ.. శ్యామ్ బెనెగల్: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి





విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. 1934 డిసెంబర్ 14న హైదరాబాద్‌లో జన్మించిన శ్యామ్ బెనెగల్ కొంకణీ మాట్లాడే చిత్రపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. కర్ణాటకకు చెందిన శ్యామ్ బెనెగల్ తండ్రి శ్రీధర్ బీ బెనెగల్ ఫొటోగ్రాఫర్ కావడంతో కెమెరా పట్ల శ్యామ్‌కు చిన్నప్పటి నుంచే ఆసక్తి ఏర్పడింది. తన 12వ ఏట తన తండ్రి బహుమతిగా ఇచ్చిన కెమెరాతో శ్యామ్ బెనెగల్ తన మొదటి చిత్రాన్ని తీశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన హైదరాబాద్ ఫిల్మ్ సొసైటీని స్థాపించి తన సినీ ప్రయాణానికి బాటలు వేసుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అంకుర్, మంథన్, మండి, నేతాజీ సుభాష్ చంద్ర బోస్: ది ఫర్‌గాటెన్ హీరో, జుబేదా, వల్ డన్ అబ్బా వంటివి అంతర్జాతీయంగా పేరు గడించాయి. ఆయన దర్శకత్వం వహించిన అనేక చిత్రాలు జాతీయ అవార్డులను గెలుచుకున్నాయి. తన 90వ జన్మదినానికి ముందు బెనెగల్ మాట్లాడుతూ తాను మూడు, నాలుగు ప్రాజెక్టులపై చర్చలు జరుపుతున్నానని చెప్పడం విశేషం.

# హాలో ఆంధ్రా...



మొదటి పేజీ తరువాయి

గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్.. సహా మరి కొన్ని అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. హాలో ఆంధ్రా.. అనకాపల్లిలో మరోసారి ప్రధాని ఆవాజ్ వినిపించనుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్చి 8న అనకాపల్లిలో పర్యటించారు ప్రధాని మోదీ. ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధికి కీలక హామీలను ఇచ్చారు కూడా. ఇటీవల నవంబర్ నెల 29వ తేదీన ప్రధాని మోదీ విశాఖలో పర్యటించాల్సి ఉంది. కానీ ప్రతికూల వాతవారణం వల్ల పర్యటన రద్దయింది. అయితే, జనవరి 8న ప్రధాని మోదీ అనకాపల్లి వస్తున్నారని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ప్రకటించారు. సోమవారం డిసెంబర్ 23 రోజున కసింకోటలో 4.53 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రులతో కలిసి ఎంపీ సీఎం రమేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనకాపల్లి జిల్లా పర్యటనపై ప్రకటన చేశారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్ సహా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారన్నారు ఎంపీ సీఎం రమేష్. అనకాపల్లి జిల్లాలో అల్యూమినియం కొత్త ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. పుడిమడకలో ఎన్టీపీసీ, ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసేందుకు ఇటీవల సిద్ధం చేశారు. కీలకమైన ఈ ప్రాజెక్టులు నిర్మాణం ద్వారా అనకాపల్లి యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. అలాగే అనకాపల్లి జిల్లాలో మూడు కేంద్రీయ విద్యాలయాలయాలు రాబతున్నాయన్నారు. అల్యూమినియం కొత్త ప్లాంట్ ఏర్పాటుకు భూసేకరణ పై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరుగుతుందని అన్నారు ఎంపీ సీఎం రమేష్. జనవరి 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు.

## కష్టాలనేవి శాశ్వతం కావు..

# 2027 చివర్లో జమిలి ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి



పులివెందుల పర్యటనలో భాగంగా.. కడప నేతలు, కార్పొరేటర్లతో తాజా పరిణామాలపై ఆయన చర్చించారు. "కష్టాలు అనేవి శాశ్వతం కావు. కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదు.మనమందరం కలిసికట్టుగా పని చేయాలి. దేశ చరితలో ఏ ఒక్కరూ చేయని మంచి పనులు చేశాం. అబద్ధాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో ఉన్నాం. మోసపూరిత హామీలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. కానీ, ..మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని మనం మార్చాం. కోవిడ్ సమయంలో కూడా సంక్షేమాన్ని ఆపలేదు. కార్యకర్తలు కాలర్ ఎగరేసుకునేలా పాలన చేశాం. 2027 చివరిలో జమిలి ఎన్నికలు రావొచ్చు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. ప్రతికార్యకర్తకు అండగా ఉంటాం" అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో.. అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. పార్టీ కార్యక్రమాలతో పాటు ఇటీవల కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కడప నాయకులు వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్పొరేషన్లలో బలం లేకపోయినా టీడీపీ నేతలు పెత్తనం కోసం ఎలా పాకులాడుతున్నారో తమ అధినేతకు వివరించారు. "మాట మీద నిలబడితే ప్రజలు వాస్తవాలను తెలుసుకుని ఆదరిస్తారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా నిత్యం మనం ప్రజల కోసమే పోరాడాలి" అని నేతలకు వైఎస్ జగన్ సూచించారాయన.

# అంబేద్కర్‌ను మానసిక క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని, మంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై బీజేపీ, హస్తం పార్టీలు పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. బీఆర్ అంబేద్కర్‌ను రెండు పర్యాయాలు ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగు పెట్టనీయకుండా కాంగ్రెస్ పార్టీయే ఆయనను మానసిక క్షోభకు గురిచేసిందని పురందేశ్వరి ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాతను తీవ్రంగా అవమానించారని ఆమె మండిపడ్డారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న పార్టీ బీజేపీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పురందేశ్వరి అన్నారు. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు 'భారతరత్న' అవార్డ్ ప్రకటించామని ఆమె ప్రస్తావించారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై స్పందించిన పురందేశ్వరి ... థియేటర్ వద్ద మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలన్నారు. ఏపీలో 25 లక్షలకు పైగా బీజేపీ సభ్యత్వాలు నమోదవుతున్నాయని ఆమె వెల్లడించారు. రాజమహేంద్రవరంలో మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు.

## 2007 నాటి కేసులో విజయవాడ కోర్టుకు

# హాజరైన ఏపీ, తెలంగాణ నేతలు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి,:** ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు విజయవాడలో కలిశారు! ఉమ్మడి ఏపీలో 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన నేతలపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ఈరోజు విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. కోర్టు తదుపరి విచారణను వచ్చే జనవరి 8కి వాయిదా వేసింది. నాడు 21 మందిపై కేసు నమోదు కాగా, ముగ్గురు విచారణ దశలో మృతి చెందారు. మిగిలిన వారంతా విచారణకు హాజరు కావాలని కోర్టు ఇదివరకే ఆదేశించింది. దీంతో అభియోగాలు ఎదుర్కొంటున్న ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు నాగం జనార్దన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, చినరాజప్ప, పడాల అరుణ, అమర్నాథ్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నం బాబు రమేశ్, కోళ్ల లలిత కుమారి, బొమ్మడి నారాయణరావు, మసాల పద్మజ, పూల నాగరాజు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గురుమూర్తి, మెట్టు గోవింద్ రెడ్డి, యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ న్యాయాధికారి ఎదుట హాజరయ్యారు. ఇందులో ఎర్రబెల్లి దయాకరరావు, నాగం జనార్దన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి తెలంగాణకు చెందిన వారు. కేసు విచారణలో భాగంగా విజయవాడకు వచ్చిన వారు తమ పాతమిత్రులను ఆప్యాయంగా పలకరించారు. వీరంతా అప్పుడు టీడీపీలో ఉన్నారు. 2007 జులై 21న అనంతపురం జిల్లా డి.హీరేహాల్ మండలంలోని ఓబులాపురం గనుల పరిశీలనకు వెళ్లారు. దీంతో వారిపై నాడు పోలీసు కేసు నమోదైంది. తమపై తప్పుడు కేసు బనాయించారని, తాము ఎక్కడా నేరానికి పాల్పడలేదని న్యాయాధికారి ప్రశ్నలకు వారు వివరణ ఇచ్చారు.


# అల్లు అర్జున్‌ను... ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా

**సినిమా పెద్దలను కూడా కలుస్తానన్న దిల్ రాజు**

**సీఎంను మరోసారి కలిసి ఇండస్ట్రీ అభిప్రాయం చెబుతానని వెల్లడి**

**ప్రభుత్వానికి, పరిశ్రమకు వారధిలా పని చేస్తానన్న దిల్ రాజు**

**రేవతి భర్తకు శాశ్వత ఉపాధి కల్పిస్తామని హామీ**



హైదరాబాద్: తాను అల్లు అర్జున్‌ను కలుస్తానని, అలాగే చిత్ర పరిశ్రమ పెద్దలను కూడా కలుస్తానని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. ఆ తర్వాత సీఎంను కలిసి చిత్ర పరిశ్రమ అభిప్రాయం చెబుతానని తెలిపారు. ఈరోజు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి శ్రీతేజ్ ను పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి తనను ఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమించారని, అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు ఆయనను కలవలేకపోయానన్నారు. అమెరికా నుంచి రాగానే సీఎంను కలిసినట్లు చెప్పారు. అల్లు అర్జున్ సహా సినిమా పెద్దలను కలుస్తానని... అనంతరం పరిశ్రమ అభిప్రాయాన్ని రేవంత్ రెడ్డికి చెబుతానన్నారు. ఇందుకోసం రేపు లేదా ఎల్లుండి సీఎంను మరోసారి కలుస్తానన్నారు. తాను ప్రభుత్వాన్ని, సినీ పరిశ్రమను సమన్వయం చేస్తానన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి చెందడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి చిత్ర పరిశ్రమ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఘటనను ఎవరైనా కావాలని చేస్తారా? రేవతి కుటుంబం వినోదం కోసం సినిమాకు వెళితే ప్రమాదవశాత్తు ఇలా జరిగిందని ఆవేదన చెందారు. రేవతి భర్త భాస్కర్‌కు శాశ్వత ఉపాధిని కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సినిమా పరిశ్రమలో శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతుందనేది దుష్ప్రచారం మాత్రమే అన్నారు. చిత్ర పరిశ్రమకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో సీఎంను కలిసి అన్ని విషయాలపై చర్చిస్తామన్నారు. ఎలాంటి సమస్య రాకుండా చూసే బాధ్యత తనదే అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ వేగంగా రికవరీ అవుతున్నాడని తెలిపారు.

# హెల్మెట్ ధారణ - జీవితానికి సంరక్షణ

## - గుంటూరు ఎస్పీ - సతీష్ కుమార్.



**గుంటూరు /డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన్ మందిర్ కూడలి వద్ద నిర్వహించిన హెల్మెట్ డ్రైవ్ లో పాల్గొన్న ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారు. యమధర్మరాజు వేషదారణలోని వ్యక్తి చేత హెల్మెట్ ధరించడంపై ద్విచక్ర వాహనాదారులకు అవగాహన కల్పిస్తున్న ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల వినూత్న శైలికి హర్షం వ్యక్తం చేసి, ట్రాఫిక్ పోలీసులను అభినందించిన ఎస్పీ గారు. ప్రమాదానికి గురైనప్పుడు హెల్మెట్ ధరించడం వలన ఎక్కువ ప్రభావం హెల్మెట్ ద్వారా గ్రహించబడి, తలకు బలమైన గాయాలు తగులకుండా మరణానికి గురయ్యే అవకాశాలు తగ్గుతాయని తెలిపారు. హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ నూరేళ్లు ఆయుష్షుతో జీవిస్తారని, హెల్మెట్ ధరించుకుంటే మరణం ఎప్పుడు మీ వెంట ఉంటుందని సందేశాన్ని వాహనదారులకు ఈ యమధర్మరాజు వేషధారణ ద్వారా తెలియజేశారు. హెల్మెట్ ధరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇంకా మరిన్ని వినూత్నమైన ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని, అంతిమంగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తమ ప్రాణాలను నిలుపుకునే విధంగా కృషి చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ గారు ఆదేశించినారు. ప్రజలు కూడా హెల్మెట్ ధరించడం పట్ల అవగాహన కలిగి ఉండి, ద్విచక్ర వాహనం నడుపునప్పుడు స్వతహాగా హెల్మెట్ ధరించాలని, తద్వారా ప్రమాదాలకు గురవకుండా తమను తాను రక్షించుకోవాలని వాహనదారులకు ఎస్పీ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ (ఏఆర్) హనుమంత్, ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై రవీంద్ర బాబు, డీఎస్పీలు, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## కోటిలింగాల,ధర్మపురి, కొండగట్టు, వేములవాడ తో

# టూరిజం కారిడార్...

### సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన ప్రభుత్వ విప్ అడ్లూరి



జనం రిపోర్టర్, వెల్గటూర్, డిసెంబర్ 24: ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాలతోపాటుకొండగట్టు,వేముల వాడ క్షేత్రాలను అనుసంధానం చేస్తూ టూరిజం కారిడార్ గా ఏర్పాటు చేయాలని ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ కోరడం పట్ల ఈ ప్రాంతప్రజలు హర్షంవ్యక్తంచేస్తున్నారు. ఇటీవల సీఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆయనధర్మపురి నియో జకవర్గం పవిత్ర గోదావరి తీరం వెంట పవిత్ర ప్రాచీన పుణ్యక్షేత్రా లకు నిలయంగా నిత్యం యాత్రి కులతో సందడిగా ఉండడంతో పాటు కోటిలింగాల శాతవాహన రాజదానిగా చరిత్ర పుటల్లో కెక్క డంతో ఈ ప్రాంతం ప్రాముఖ్యత సంతరించుకుందని, ఇలాంటి పరిస్థితిలో వేములవాడ, కొండ గట్టు, ధర్మపురి ఆలయాలతో కోటిలింగాలను అనుసంధానం చేస్తూ టూరిజం కారిడార్ చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకో వడంతో పాటు ఆధ్యాత్మిక, చారి త్రకంగా యాత్రికులను అలరింప చేసే అవకాకాశంఉంది.ఈపుణ్య క్షేత్రాలతో పాటు మంచిర్యాల జిల్లా గోదావరి తీరంలోనిగూడెం సత్యనారాయణ స్వామి ఆల యాన్ని కూడా ఈ టూరిజం కారిడార్ లో కలిపితే బాగుం టుందని భక్తులు కోరుతున్నారు.

## తెల్ల కొండలో గిరిజనులకు రగ్గులు పంపిణీ

### సేవారధి స్వచ్ఛంద సేవకులు



రాజవొమ్మంగి, డిసెంబర్ 24 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల పరిధిలోని తెల్ల కొండ గ్రామంలో సేవారధి స్వచ్ఛంద సేవకులు గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు గ్రామంలోని పేదలకు రగ్గులు పంపిణీ చేయడం జరిగిందని,ఈ కార్యక్రమానికి బోర్నగూడెం ఆశ్రమ పాఠశాల ఆఫీస్ సబర్డినేట్ దేవరపల్లి తాతాజీ రగ్గులను దానం చేశారని, సేవారధి స్వచ్ఛంద సేవకులు దూర ప్రాంతాల్లోని దాతలు మరియు లబ్ధిదారులకు మధ్య వారధిగా సేవలను అందిస్తున్నామని చోడి బాబు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సేవారధి స్వచ్ఛంద సేవకులుగా బీరబోయిన ప్రవీణ్, నేతులు జాషువా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వెలగలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపు



రాజవొమ్మంగి, డిసెంబర్ 24 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుకుంపాలెం సచివాలయం వెలగలపాలెంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమ్య,చిన్నాయమ్మ,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన డీ ఎడ్ కళాశాల పిడి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి



రాజవొమ్మంగి, రంపచోడవరం డిసెంబర్ 24 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ లోని ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న రంపచోడవరం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల (డీఎడ్ కళాశాల) లో పనిచేస్తున్న కె పోతురాజు (పి.డి) అను వ్యక్తి కళాశాల విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును విద్యార్థులు మీడియాకు తెలియపరచడంతో విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్ మంగళవారం కళాశాల వద్దకు వెళ్లి పరిశీలించి సమస్య తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం శిరీషా దేవితో విద్యార్థులందరూ కళాశాల పిడి పోతురాజు విద్యార్థినిలకు ఇబ్బంది పెట్టిన తీరును, ఎక్కడబడితే అక్కడ టచ్ చేయడం,అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును,విద్యార్థినులతో కులాలను,మతాల అంశాలను ప్రస్తావిస్తూ ఉండేవాడని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సభ్యకరంగా ప్రవర్తించటం హేయమైన చర్యని,అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చట్ట పరంగా శిక్ష పడాల్సిందేనని మీడియా ముఖంగా ఆమె మాట్లాడడం జరిగింది సదరు వ్యక్తి తన తప్పుని కప్పిపుచ్చుకోవడానికి గిరిజన సంఘం నాయకుల మద్దతు కోరడం తప్పని,గిరిజన సంఘం పెద్దలందరూ వాస్తవాలు తెలుసుకొని ఇటువంటి ఘటన జరగకుండా అందరం చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్,రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కుర్లా రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుంచి తప్పించాలి ..

### లేకపోతే మక్తల్ నుంచే పెద్ద ఎత్తున నిరసన ప్రారంభిస్తాం ..

### దేవుళ్లతో సమానంగా అంబేద్కర్ ను ప్రజలు పూజిస్తున్నారు

### రాజ్యాంగం వల్లే అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు

### అల్లు అర్జున్ విషయంలో సీఎం రేవంత్ కే అందరూ మద్దతు పలుకుతున్నారు ..

### కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమైన మక్తల్ జాతర బ్రహ్మోత్సవాలు

### మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



మక్తల్ డిసెంబర్ 24 జనం రిపోర్టర్: రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట శ్రీహరి డిమాండ్ చేశారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్షణం క్యాబినెట్ నుంచి అమిత్ షాను తప్పించాలని, లేకపోతే మక్తల్ నుంచే పెద్ద ఎత్తున నిరసన బాట పడతామని హెచ్చరించారు. దేవుళ్లతో సమానంగా అంబేద్కర్ ను ప్రజలు పూజిస్తారని... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే బీసీ, ఎస్సీ ,ఎస్టీలు, అగ్రవర్ణాల పేదలు సంక్షేమ ఫలాలను పొందుతున్నారని అన్నారు తనలాంటి సామాన్య వ్యక్తి సైతం ఈరోజు ఎమ్మెల్యేగా ఉన్నాడంటే అందుకు కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని, ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిలబడడానికి కూడా కారణం రాజ్యాంగమేనని అన్నారు. రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు సైతం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రమాణస్వీకారం చేశారని గుర్తు చేశారు. ఏఐసీసీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, అమిత్ షాను బర్తరఫ్ చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని అన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను ఇచ్చిందని, అటువంటి రాజ్యాంగాన్ని కించపరిస్తే కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని తేల్చి చెప్పారు. సినీ స్టార్ అల్లు అర్జున్ థియేటర్ ఘటన విషయంలో సైతం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాల నిలిచారని, సామాన్యుడి కుటుంబం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ మద్దతు పలికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. థియేటర్ ఘటన సమయంలో పోలీసులు చెప్పినా సరైన సమయంలో హీరో వెళ్లక పోవడంతో తొక్కిసలాట జరిగి ఒక మహిళ చనిపోవడంతో పాటు చిన్నారి బాలుడు ఇంకా కోమాలోనే ఉన్నారని అన్నారు. కేవలం ఒక్కరోజు జైల్లో ఉండి వచ్చిన అల్లు అర్జున్ కు యావత్ సినీ పరిశ్రమ తరలివచ్చి సంఘీభావం తెలిపారని, అయితే ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబాని పరామర్శించేందుకు ఎవరూ రాలేదని గుర్తు చేశారు. చట్టం అందరికీ సమానమేనని, సామాన్యుల పక్షాన నిలిచి సినీ పరిశ్రమను సైతం లెక్కచేయకుండా ఎదురు నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి పనితనాన్ని చూసి అందరూ జేజేలు పలుకుతున్నారని, పేద బడుగు బలహీన వర్గాల పక్షాన ఎల్లప్పుడూ సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల పక్షాన తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సినిమా హీరోలు కేవలం తెరపైనే కాకుండా నిజజీవితంలో సైతం మంచి పనులు చేసి ప్రజల పక్షాన నిలవాలని హితవు పలికారు. అనంతరం మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు కనివిని ఎరుగని రీతిలో విజయవంతమయ్యాయని, ప్రతి ఒక్కరూ కురుమూర్తి, మన్యంకొండ జాతర తరహాలో అద్భుతంగా జరిగాయని ప్రజలు చర్చించుకున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. జాతర ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు తోడ్పడిన ప్రతి ఒక్కరికి చేతులు జోడించి నమస్కారాలు తెలిపారు. వచ్చే ఏడాది మఖ్తల్ జాతర ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకుందామని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, చంద్రకాంత్ గౌడ్, ఎ. రవికుమార్ ,కోళ్ల వెంకటేష్, కున్ని నాగేందర్ , కావలి ఆంజనేయులు, రాయికోడ్ ఆనంద్, వల్లంపల్లి లక్ష్మణ్, శంషుద్దీన్, కావలి తాయప్ప, నూరుద్దీన్, పంచలింగాల నగేష్, బోయ నరసింహ, సాదిక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్ , బ్యాగర్ సురేష్, శేఖర్ , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను వెంటనే క్షమాపణ చెప్పాలి

### అంబేద్కర్ ను అవమానించిన బిజెపి పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### మహా ఎమ్మార్పీఎస్ మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ



కుతుబుల్లాపూర్, 24డిసెంబర్ ( జనం న్యూస్ ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని మహా ఎంఆర్పీఎస్ మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని, ఏడు జన్మలకు పుణ్యం వస్తుందని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం తన అహంకారానికి నిదర్శనము అన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు,ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు మీకు లేదని, అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నారని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబాబు కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## చెరుకు పంట రవాణాకు అనుమతి ఇవ్వాలని సిఐ కి వినతి



ఆత్మకూర్ వనపర్తి డిసెంబర్ 24 జనం రిపోర్టర్: తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ అనుబంధం (చెరుకు సంఘం) ఆధ్వర్యంలో ఆత్మకూరు సిఐ కి మంగళవారం నాయకులు చెరుకు పంట రవాణా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ చెరుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జేఎస్ గోపి మాట్లాడుతూ అమరచింత ఆత్మకూర్ మండలాల నుండి రైతుల నుండి కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించిన అగ్రిమెంట్ ప్రకారం చెరుకుని లారీలలో, ట్రాక్టర్లతో కంపెనీకి తీసుకెళ్లే మార్గంలో పగలు,రాత్రి వేళల్లో చెరుకు రవాణాకు అనుమతి ఇవ్వాలని కోరారు. మదనాపురం పిఎస్ పరిధిలో చెరుకులోడుతో వెళ్తున్న వాహనాలను ఆపుతున్నారు. దాని వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ రైతు సంఘం నాయకులు దేవస్వామి అరుణ్ కుమార్ అంజి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా చేసిన

# వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

### ఏఐసీసీ పిలుపుమేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ

### డిసిసి జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి



నారాయణపేట వనపర్తి డిసెంబర్ 24 జనం రిపోర్టర్: పార్లమెంటులో రాజ్యాంగంపై జరిగిన చర్చలో హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ను నిండు సభలో అవమానించారని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఏఐసీసీ పిలుపు మేరకు,భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ ను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అమర్యాదపూర్వకమైన అభ్యంతరకరమైన మాటలు మాట్లాడినందుకు అమిత్ షా వ్యాఖ్యాలను వెతిరేకిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ నాయకులు పసుల నీరజ్ అడ్వకేట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఎంపీటీసీల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్, వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,నర్వ టౌన్ ప్రెసిడెంట్ వావిల వెంకటేశ్వర్ రెడ్డి, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, నర్వ మండల నాయకులు సతీష్ గౌడ్ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసి అక్కడినుండి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని కలెక్టర్ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు , జిల్లా ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ ,నారాయణపేట టౌన్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## షెహభాష్! కప్పు గెలిచినందుకు నార్వల జట్టుకు

# అభినందనలు తెలిపిన ఆకుల బాబు



నార్వల / డిసెంబర్ 25 ( జనం రిపోర్టర్): చాలా సంవత్సరాల తర్వాత నార్వల జట్టు క్రికెట్ గేమ్ లో కప్ గెలిచినందుకు టీమ్ సభ్యులకు , కోచర్ పి మహేశ్వర్ కు, కెప్టెన్ సి చిరంజీవికి మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల బాబు అభినందనలను తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారుల సమక్షంలో కేకును కట్ చేసారు. చాలా రోజుల తర్వాత క్రికెట్ ఫైనల్లో గెలిచి నార్వల పేరు ప్రఖ్యాతలను ఇనుమడింప చేసినందుకు క్రీడాకారులందరికి శుభాభివందనాలు తెలిపారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంగూరి మహేష్ బాబు గారి జ్ఞాపకార్ధం నిరుపేదలకు భోజనం పంపిణీ



డిసెంబర్ 24 పొదిలి జనం రిపోర్టర్: నెల్లూరు జిల్లా వాస్తవ్యులు కీర్తిశేషులు డాక్టర్ వంగూరి మహేష్ బాబు గారి జ్ఞాపకార్ధం వారి సోదరుడు వంగూరి జగదీష్ బాబు గారు మరియు వారి కుటుంబ సభ్యుల నిరుపేదలకు భోజనం అందజేయాలన్న మంచి ఉద్దేశం తోటి ఈరోజు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు నాకు ఈ భోజనం అందించిన వారు ఎవరైనా మంచిగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి, గౌసియా, రంగలక్ష్మి పాల్గొన్నారు

## తోటపల్లిలోని శ్రీ ఆదిత్య పాఠశాలలో

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకులు




ఎటపాక డిసెంబర్24 జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం తోటపల్లిలోని ఆదిత్యా పాఠశాలలో మంగళవారం ఆదిత్యా పాఠశాల డైరెక్టర్ కడియాల వెంకట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి.ఈ వేడుకల్లో వెంకట్ మాట్లాడుతూ..పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..మానవులు అందరు యేసుప్రభు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభు మార్గంలో నడుచుకోవాలని సందేశం ఇచ్చారు.ఈ వేడుకలో అకడమిక్ ఇంచార్జ్ చైతన్య ,వైస్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి ,కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సత్య మల్లిక ,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపట్నం 4 వ సచివాలయంలో రెవెన్యూ సదస్సు



రేపల్లె డిసెంబర్ 24 జనం రిపోర్టర్: .మండల కేంద్రమైన నిజాంపట్నం పరిధిలోని ఉన్న 4వ సచివాలయపరిదిలోగల హార్బర్, ఎక్స్టెమిలటరీకాలని,తామస్ పేట,తదితర గ్రామాల ప్రజలు రెవిన్యూ సమస్యలుంటే గ్రామ సభలో అర్జీ రూపంలో తెలియపరచాలని తాసిల్దార్ షాకీర్ పాషా తెలిపారు. నిజాంపట్నం 4 వ సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఆన్లైన్, పేర్లు తప్పులు ఉంటే తొలగించుట, నివేశ స్థలాల కొరకు, పట్టాదార్ హాలో పాస్ పుస్తకాలు, క్లాసిఫికేషన్ మార్పు కొరకు అనేక రకాల సమస్యలపై ఉన్న రైతులు కార్యక్రమంలో అర్జీ రూపంలో తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిజాం పట్నం కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, ఎండోమెంట్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిశీలించేందుకే రెవెన్యూ సదస్సులు



రేపల్లె డిసెంబర్ 24 జనం రిపోర్టర్: రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు మంగళవారం మండలంలోని గంగడి పాలెం, చెన్నుపల్లి వారి పాలెం గ్రామాలలో ఈరోజు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఈ రెవెన్యూ సదస్సులో పరిష్కరించేందుకు రైతులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో నమోదు చేస్తే వాటిని పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమం కు మండల తాసిల్దార్, మండల స్పెషల్ ఆఫీసర్ మండల లెవెల్ అధికారులు ఆర్ ఐ రాంబాబు సచివాలయ సిబ్బంది హాజరై నారు ఈ సదస్సులు గంగిడి పాలెం 12అర్జీలు, చెన్నుపల్లివారి పాలెం 12 అర్జీలు వచ్చి నట్లు ఆయన చెప్పారు.

## జనవరి 30న విజ్ఞాన్ ఫార్మసీలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్



పొన్నూరు డిసెంబర్ 24. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో జనవరి 30 నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ కాన్ఫరెన్స్ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్కు సంబంధించిన బ్రౌచర్ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు మాట్లాడుతూ "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ – ఏ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్" అనే అంశంపై మూడు రోజుల పాటు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ను " నెక్స్ట్జెన్ ఫార్మా కనెక్ట్ – 2025" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్, గౌరవ అతిథులుగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్ రెడ్డి, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎం.వెంకట రమణ, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే హాజరవుతారని పేర్కొన్నారు. అదే విధంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్లోని బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి, గౌరవ అతిథులుగా హెదరాబాద్లోని బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో – ఫౌండర్ డాక్టర్ మానిక్ రెడ్డి పుల్లగుర్ల, హైదరాబాద్లోని జెనరా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ శ్రీనివాస్ ఆరుట్ల హాజరవుతారని వెల్లడించారు. ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్, ఫార్మాకో జీనోమిక్స్ అండ్ ప్రెసిషన్ థెరపాటిక్స్, నానోటెక్నాలజీ అండ్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, కంప్యుటేషనల్ టూల్స్ అండ్ ఏఐ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిజైన్, ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ క్లినికల్ ట్రయల్ డిజైన్స్ ఫర్ ప్రెసిషన్ థెరపాటిక్స్, రోల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఇన్ టార్గెటెడ్ థెరపీ అనే అంశాలపై కూలంకషంగా చర్చిస్తారని పేర్కొన్నారు. బ్రౌచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ విధానము, వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారులకు న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): మంగళవారం కలెక్టర్ రేట్ లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జరుపుకునే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... ప్రతి పౌరునికి వినియోగదారుల హక్కుల గురించి



తెలియజేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారికి న్యాయం చేకూర్చే దిశగా అధికారుల పని చేయాలని ఆయన తెలిపారు. వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం పై అవగాహన కల్పిస్తూనే వారి



యొక్క ఉద్దేశాలను, సూచనలు, సలహాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఎస్సిడబ్ల్యూడిఓ మల్లేశం, తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి రియాజ్, చౌక ధరల దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకా రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన అంబటి

పొన్నూరు డిసెంబర్ 24. జనం రిపోర్టర్: చేబ్రోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చేబ్రోలు గ్రామానికి చెందిన నాగిశెట్టి ఉదయ్ కుమార్తె తీవ్ర గాయాలుపాలై గుంటూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను మంగళవారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి విషయాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ సోదరీమణులకు
## క్రిస్మస్ శుభాకాంక్షలు :- కందుల వేణు వర్ధన్



పొన్నూరు డిసెంబర్ 24. జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ . మంగళవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం లో కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆ యేసు క్రీస్తు ఈ లోకానికి సామాన్యుడిగా జన్మించి ఈ లోక రక్షణార్థమై ఈ లోక పాప పరిహారమై తాను సిలువలో మరణించి మనందరిని సజీవంగా ఉంచారని, అలాంటి యేసు యొక్క బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో దోహదం చేస్తుందని, యేసు బోధించిన శాంతి సమానత్వం ప్రేమ ఆప్యాయత అనురాగాలు ఈ లోకం మనుగడకు ప్రపంచ మానవుల శ్రేయస్సుకు ఎంతో మేలు చేస్తున్నాయని అలాంటి మహోన్నతమైన ప్రభువైన ఏసు బాటలో మనందరం పయనించాలని తెలియజేస్తూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు .ప్రపంచ వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ క్రిస్మస్ పండుగ నాడు క్రైస్తవ కుటుంబాలు వారి పిల్లలతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని కందుల వేణు వర్ధన్ తెలిపారు.


# అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగల పట్టుకున్న పోలీస్ అధికారులు..!!

### 7 లక్షల 80000 రూ.. 10 తులాల బంగారం స్వాధీనం చేసుకున్న పోలీసులు..!!

### వికారాబాద్ జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): సిసిఎస్,వికారాబాద్ జిల్లా.ఒంటరిగా ఉన్న మహిళల దగ్గర తేది 20.09.2024 రోజున బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2.5 తులాల బంగారు గోలసు స్నాచింగ్ జరిగింది, 22.09.2024 రోజున వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2.5 తులాల బంగారం గోలసు స్నాచింగ్ జరిగింది మరియు అదే రోజున (తేది 22.09.2024) కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా బంగారు గోలసు స్నాచింగ్ చేయుటకు ప్రయత్నించినారు అని పిర్యాదులు రాగా అప్పటికప్పుడే ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో రెండు రోజులలోనే 3 స్నాచింగ్ కేసులు నమోదు అవ్వగా అట్టి కేసుల నిందితులను గుర్తించి, అరెస్టు చేయాలని ఉద్దేశం తో ఇట్టి కేసులను ఛాలెంజ్ గా తీసుకొని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా ఆద్వర్యంలో టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. టెక్నికల్ ఆధారాలు,ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో ఏర్పాటు చేసిన సిసిటివి ద్వారా సేకరించిన ఆధారాలతో జిల్లాలో చైన్ స్నాచింగ్ చేసిన అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ నేరస్థులు అయిన ఎండి జావిద్ మరియు ఒక మైనర్ బాలుడు ఇద్దరినీ కర్ణాటక రాష్ట్రం బిధర్ జిల్లా, హుంనాబాద్ తాలూకా లోని తేజస్ లాడ్జ్ వద్ద వికారాబాద్ సిసిఎస్ పోలీస్ అధికారులు



అదుపులోకి తీసుకోవడం జరిగింది.

నేరం చేయు విధానము :నేరస్థులు అయిన ఎండి జావిద్ మరియు మైనర్ బాలుడు స్నాచింగ్ చేయడానికి ముందుగా తాము దొంగతనం చేసిన ద్విచక్ర వాహనం పైన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి, తమ దగ్గర పెప్పర్ స్ప్రే మరియు ఒక వేట కొడవలి ని వెంటపెట్టుకుంటారు.ఇట్టి నేరస్తులు వాకింగ్ చేసే మహిళ లను ,ఆరుబయట కూర్చున్న మహిళ లను, కిరాణా కొట్టులలో ఉన్న మహిళ లనే లక్ష్యంగా చేసుకుంటారు. వీరిలో ఒక నేరస్తుడు బైక్ నడిపిస్తాడు ఇంకొక నేరస్తుడు వెనకాల కూర్చొని ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వాళ్ళ మెడలో ఉన్న బంగారం గొలుసులను స్నాచింగ్ చేసుకొని అక్కడి నుండి బైక్ మీద పారిపోతారు. ఎవరైనా వారిని ఎదిరిస్తే వారి కళ్ళలో పెప్పర్ స్ప్రే కొట్టి, వేట కొడవలితో బయపెట్టి పారిపోతారు. ఇట్టి నేరస్తులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే దొంగతనాలకు పాల్పడుతారు. ఆదివారం రోజున ఎలాంటి నేరాలకు పాల్పడరు. ఏ1 నేరస్థుడు అయిన ఎండి జావిద్ దొంగతనానికి వచ్చే ప్రతి సారి తన వెంబడి ఆరిఫ్, మేరాజ్, అర్షాద్, రశీద్ పటేల్, ఆఫ్రోజ్, వజీద్, సమీర్, రవూఫ్, అర్బస్ లలో ఎవరినైనా ఒకరిని తోడుగా తీసుకొని వచ్చి నేరాలకు పాల్పడుతాడు. ఏ1 నిందితుని పైన కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్ మరియు రంగారెడ్డి జిల్లాలలో మొత్తం కలిపి సుమారు 150 కేసులు నమోదై ఉన్నాయి.

పోలీసుల నుండి తప్పించుకొనే విధానం:

నేరస్థులు నేరాలకు పాల్పడిన తర్వాత చాలా చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటారు. ఇన్ని నేరాలకు పాల్పడి కూడా కేవలం రెండు సార్లు (ఇది రెండవ సారి ) మాత్రమే పోలీసులకు చిక్కినారు. నేరస్తుడు నేరం చేసిన వెంటనే పోలీసులకు చిక్కకుండా వెంటనే తాము వాడిన బైక్ యొక్క నెంబర్ ప్లేట్ మరియు తాము వేసుకున్న బట్టలను మార్చేస్తారు. టెక్నికల్ గా కూడా పోలీస్ లకు చిక్కకుండా నిందితులు ఎప్పటికప్పుడు తన సెల్ ఫోన్ లు, సిమ్ కార్డ్స్ మార్చుకుంటూ, తమ సెల్ ఫోన్ నుండి ఎవరికి కూడా డైరెక్ట్ గా కాల్స్ చేయకుండా జాగ్రత్తపడుతారు. దారిన పోయే అమాయకులతో మంచిగా మాట్లాడుతూ వారి మొబైల్ ఫోన్ తీసుకొని వారి ఫోన్ నెంబర్ తో నేరస్థులు తమ సెల్ ఫోన్ లో వాట్సప్ ఏర్పాటు చేసుకొని వాడుతారు. తమ సెల్ ఫోన్ లోని ఇంటర్నెట్ తో కాకుండా తమ ఇతర మొబైల్ లోని హాట్ స్పాట్ తో వీళ్ళు ఇంటర్నెట్ కనెక్ట్ చేసుకొని వాడుతారు. మరియు నేరాలు చేయడానికి వచ్చే ముందు 100 కిలోమీటర్స్ దూరంగా ఉన్నప్పుడే తమ సెల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసుకొని వచ్చి, నేరం చేసిన తర్వాత తిరిగి 100 కిలోమీటర్స్ దూరం వెళ్ళిపోయి తమ సెల్ ఫోన్ లను నేరస్థులు స్విచ్ ఆన్ చేసుకుంటారు.

ఏ1 నేరస్తుని పైన 2%అం ూంఎంశ్రీ.ుఅర్.ఖఅం% సెషన్స్ జడ్జ్ , బిధర్ (సిట్టింగ్ %ఫ్% బసవకళ్యాన్) కోర్ట్ లో ఎన్ బి డబ్ల్యూ పెండింగ్ లో ఉంది, మరియు 2020 సంవత్సరం లో నిందితుడు చర్లపల్లి జైలు(జుడిసియల్ కస్టడీ ) లో ఉన్నపుడు కరోన వ్యాధి రాగ చికిస్తా కొరకు గాంధీ హాస్పిటల్ నందు అడ్మిట్ చేయగా అక్కడ ఉన్న ఎస్కార్ట్ పోలీస్ సిబ్బంది కండ్లు కప్పి, పోలీసులకు చిక్కకుండా అక్కడి నుండి పారిపోయినాడు. అప్పుడు చిలకల గూడ పోలీస్ స్టేషన్ నందు కేసు చేసి ఏ1 నేరస్థున్ని పట్టుకొని రిమాండ్ చేయగా జైలులో ఉన్నాడు. అప్పటి నుండి జైలులో ఉండి 2022 నవంబర్ లో 2%అం ూంఎంశ్రీ.ుఅర్.ఖఅం% సెషన్స్ జడ్జ్ , బిధర్ (సిట్టింగ్ %ఫ్% బసవకళ్యాన్) కోర్ట్ నుండి బెయిల్ తీసుకొని బయటకి రావడం జరిగింది. మళ్ళీ కోర్ట్ కు వెళ్ళాక పోవడం తో అట్టి కోర్ట్ లో %చీదీఔ% పెండింగ్ లో ఉంది.

నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా జిల్లాలో వికారాబాద్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో చైన్ స్నాచింగ్ చేయడం జరిగింది మరియు కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ చేయుటకు ప్రయత్నం చేయడం జరిగింది. ఇవేకాకుండా సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట్, జహీరాబాద్ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కూడా నిందితుడు చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది.ప్రస్తుతం నిందితున్ని వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన చైన్ స్నాచింగ్ కేసులో వికారాబాద్ సిసిఎస్ పోలీస్ అధికారులు అరెస్ట్ చేయడం జరుగుతుందిరికవరీ : నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పిఎస్ లో నమోదు అయిన కేసులో నుండి 2.5 తులాల గోల్డ్ చైన్, సదాశివపేట్ పిఎస్ పరిధిలోని కేసులో 4 తులాల గోల్డ్ చైన్, జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కేసులోని 3.5 తులాల గోల్డ్ చైన్ లను మొత్తం సుమారు 7,80,000/- రూపాయల విలువ గల 10 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేరస్తుల నుండి రెండు పెప్పర్ స్ప్రే లు మరియు వెటకొడవలి లను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

జాగ్రతలు:

స్నాచింగ్ చేసే నేరస్తులు ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకొని నేరాలు చేస్తారు కావున ఒంటరిగా ఉండే మహిళలు జాగ్రతగా ఉండాలని, ఒంటరిగా ఉన్నప్పుడూ తమ దగ్గర ఉన్నటువంటి బంగారం ఆభరణాలు కనబడకుండా జాగ్రత్తపడాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే తమ కుటుంబ సభ్యులకు గాని, తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని తెలియజేయాలని, లేదా డైల్ 100 ద్వారా జిల్లా పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తే ఎల్లప్పుడు పోలీస్ అధికారులు జిల్లా ప్రజల కోసం అందుబాటులో ఉంటారని ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది. పై కేసును ఛేదించిన పోలీసు అధికారులు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా, హెచ్చిఎస్చెన్నయ్య గౌడ్, జయవర్ధన్, శివకుమార్, పి సి ఎస్క్రిష్ణ రెడ్డి, రాఘవేంధర్ రెడ్డి, అంజప్ప, రామకృష్ణ లకు రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది.

### కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను
## మంత్రి పదవి నుంచి తొలగించాలి..!!

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి పరిగి డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎఐ సిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖరియ మరియు లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు



నిరసన తెలిపారు. వికారాబాద్పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి గురించి చులకన చేసి మాట్లాడడం అనేది చాలా బాధాకరమైన విషయం... నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు తోడు దొంగలు, మోడీ అమిత్ షా కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారు.దానిలో భాగంగానే అంబేద్కర్ ని ఈ విధంగా చులకన చేసి మాట్లాడుతున్నారు.ఈ నిరసన కార్యక్రమం కేవలం ప్రారంభం మాత్రమే ఇంక ముందు ముందు చాలా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.కలెక్టర్ కి వినతిపత్రం అందించి దేశవ్యాప్తంగా ఉన్న డిసిసిల ద్వారా వినతి పత్రాలను కలెక్టర్ల ద్వారా భారత రాష్ట్రపతికి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నామని అని ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి తెలిపారు.

## ఆరోపణలు అవాస్తవం



మొగల్తూరు డిసెంబర్ 24 జనం రిపోర్టర్:తమ అల్లుడు ఉండ్రాజవరపు కృష్ణమూర్తి తమ కుమార్తె ఉండ్రాజవరపు కుమారిపైన మరియు తమ పైన చేసిన ఆరోపణలులో వాస్తవం లేదని ఉండ్రాజవరపు కృష్ణమూర్తి అత్త అనుపోగుల మరియమ్మ మామ అనుపోగుల లాజర్ లు ఖండించారు. మంగళవారం మొగల్తూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ తమ కుమార్తె కుమారి పై తమ అల్లుడు లేనిపోని ఆరోపణలు చేసి అనేక ఇబ్బందులకు గురి చేశాడని తెలిపారు. పెద్ద మనుషులు తెన్నేటి శేఖర్ మరికొంత మంది పెద్దలు కలిసి ఉండ్రాజవరపు కృష్ణమూర్తిని ఇబ్బందులకు గురి చేసినట్లు చెప్పిన మాటలలో వాస్తవం లేదని వారు ఖండించారు. తమ కుమార్తె కుమారిని భర్త కృష్ణమూర్తి తరచూ అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేసేవాడని తమ కుమార్తెకు తామంతా కలిసి వేరే వివాహం జరిపించినట్లు చెప్పిన మాటలలో వాస్తవం లేదని పెద్ద మనుషులు తెన్నేటి శేఖర్ మరి కొంత మంది పెద్దలు కలిసి అనేక రకాలుగా ఇబ్బందులుకు గురి చేసినట్లు చేసిన ఆరోపణలు వాస్తవం కాదని వారు ఖండించారు. తమ కుమార్తె కుమారినీ అల్లుడు కృష్ణమూర్తి కొట్టి దుర్భసలాడి అనేక రకాలుగా తరచూ ఇబ్బందులు పెడుతుంటే బాధపడి కుమార్తె కుమారి అత్తవారింటిలో ఉండడానికి నిరాకరించిందని తెలిపారు. భర్తతో కాపురం చేయడానికి నిరాకరించడంతో తమ అల్లుడు తమ కుమార్తె పైన, తమ పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని, తమ అల్లుడు కృష్ణమూర్తి ఎవరికీ తెలియకుండా కొంతేరు గ్రామానికి చెందిన కుమారి అనే ఆమెతో రెండు వివాహం చేసుకున్నాడని వారు తెలిపారు.

## మాజీ ఎంపీ నందిగం ను కలిసిన సజ్జల



గుంటూరు/డిసెంబర్ 24(జనం రిపోర్టర్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక దళిత ఎంపీ నందిగం సురేష్ ను అక్రమంగా అరెస్టు చేసి నాలుగు నెలలుగా జైల్లోనే ఉంచుతున్నారని మాజీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం గుంటూరు నగరంలోని జిల్లా జైలులో ఉన్న వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ములాఖత్ లో సజ్జల రామకృష్ణారెడ్డి పరామర్శించారు.. అనంతరం మీడియాతో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క కేసు మీద కూడా పూర్తిస్థాయిలో ఆధారాలు లేవన్నారు.. అన్ని కేసులో అప్పటికప్పుడు సృష్టించినవి అని చెప్పారు.. తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు..



రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా మాత్రమే పరిపాలన అందించారని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, గుంటూరు ఈస్ట్ వైసిపి ఇన్చార్జి షేక్ నూరి ఫాతిమా పలువురు కార్పొరేటర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపిన
## మహానీయుడు ఏసుక్రీస్తు.....

– రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్....



రామగుండం/డిసెంబర్ 24(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని స్థానిక బృందావన్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ మాట్లాడుతూ, కుల మత విభేదాలు ఉండకూడదని మతాలు వేరైనా మన మనసులో అంతా ఒకటేనని, అందుకే ప్రతి ఒక్కరం కులమేదైనా, మతమేదైనా కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవాలని మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపిన మహానీయుడు ఏసుక్రీస్తు అని అతడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, క్రైస్తవ మత పెద్దలతో కలిసి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు కేకు తినిపించి, వారికి క్రిస్మస్ శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ను క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సోదర, సోదరీమణులు శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ కుమారస్వామి, తాసిల్దార్ తూమ్ రవీందర్ ,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, క్రైస్తవ మత పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### మురుమురు మోడల్ అంగన్వాడి కేంద్రంలో
## ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు...



రామగుండం/డిసెంబర్ 24(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల మురుమురు గ్రామంలోని మోడల్ అంగన్వాడి కేంద్రంలో ముందస్తుగా, క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయు రాలు పెండాల విమల తెలిపారు. ఈ సందర్భంగా పెండ్యాల విమల మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కుల మతాలకతీతంగా మా పాఠశాలలో సాంప్రదాయాలతో పండుగలను నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగానే మా అంగన్వాడి కేంద్రంలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు పిల్లలు, పిల్లల తల్లుల మధ్యలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది అని టీచర్ పెండ్యాల విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల విమల, కమిటీ సభ్యులు రామ్ లావణ్య, ఎస్ ఆర్ స్వాతి, మగ్గిడి సంతోషి, దాసరి సంగీత, జ్యోతి, స్రవంతి, రమ్య, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు..!




రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని ఆపిల్ కిడ్స్ స్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్, రామగుండం లయన్స్ క్లబ్ మగువ అధ్యక్షురాలు గాలి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేకును విద్యార్థులచే కట్ చేసి సీట్లు పంచారు. అనంతరం పాస్టర్ తిమోతి పాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ, ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు జననం క్రిస్మస్ రోజున పండుగలా జరుపుకుంటారని చిన్నారి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ఇంకా ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అరుణ, ఉపాధ్యాయిని లు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి సర్కారు సాయం

### :- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యనవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 85 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణలో పేదింటి పెళ్లికి సర్కారు ఆర్థిక సాయంతో తోడు నిలుస్తున్న రాష్ట్రం



తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జయరాం, డిప్యూటీ తాసిల్దార్ లలిత, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, ఎంపీ ఓ విజయ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు మధు రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్, మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డె రాములు, రైతుకిసాన్ సెల్ గుండాల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందడ నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఖదీర్, మాజీ ఎంపీటీసీ ఏ క్బాల్, సంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ లో చేరిన న్యాయవాది బి. హనుమంతు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా దారూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన న్యాయవాది బి.హనుమంతు మంగళవారం టీపీసీసీ లీగల్‌సెల్ లో చేరారు. పొన్నం అశోక్‌గౌడ్ చైర్మన్ టీపీసీసీ లీగల్‌సెల్ లా, హ్యూమన్‌రైట్స్ మరియు ఆర్టీఐ డిపార్ట్‌మెంట్ సమక్షంలో చేరడంతో ఆయన కండువా కప్పి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కి న్యాయ పరమైన విషయాల్లో అండగా ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ, టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ కె.నరేందర్ తదితరులు ఉన్నారు.

# ఏసు అనుగ్రహం అందరిపై ఉండాలి....

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తు అని, అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## నారాయణ హైస్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు.



పొన్నూరు డిసెంబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దైవజనుడు ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పలువురు విద్యార్థులకు పంచిపెట్టారు. ఏజీఎం శివ నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాప పరిహారమై యేసుక్రీస్తు ఈ లోకంలో మానవునిగా



జన్మించాడన్నారు. క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుగుతాయని ఈ నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థులతో పాటు అధ్యాపక బృందం పాల్గొని క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగ జరుపుకొనటం సంతోషమని అన్నారు. అనంతరం చిన్నారులు వివిధ క్రిస్మస్ వేషధారణతో క్రిస్మస్ సందేశ లఘు నాటికలు ప్రదర్శించారు. నారాయణ హై స్కూల్ కోఆర్డినేటర్స్ తిరుమలరావు, బేబీ రాణి, ప్రతిభ తో పాటు ప్రిన్సిపల్ భార్గవి దేవి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించాలి...

### సిబ్బంది సమయపాలన పాటిస్తూ త్వరగా స్కానింగ్ పరీక్ష ఫలితాలు అందించాలి....

### రామగుండం ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష....



రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): రామగుండం ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న 350 పడకల ఆసుపత్రి పనులు రాబోయే 10 నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. రామగుండంలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఆసుపత్రి పనులను, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ దశలో ఉన్న పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం ప్రకారం సకాలంలో పూర్తి చేసి ప్రజలకు 10 నెలలలో అందుబాటులోకి నూతన ఆసుపత్రి భవనాన్ని తీసుకురావాలన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఈ.ఎన్.టి, డెంటల్, ఏ.ఆర్.టి సెంటర్, న్యూ బ్లాక్ లను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు నిర్వహించే వివిధ పరీక్షల ఫలితాలు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టిఫా స్కానింగ్ సేవలు గర్భిణీ మహిళలు విస్తృతంగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. ఆస్పత్రిలోని పేషంట్లతో మాట్లాడి వారికి ఏ విధమైన సేవలందితున్నాయో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ అప్పారావు, డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 25వ.డివిజన్ పద్మావతి కాలనీ 50 లక్షలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించిన పూర్వ 45డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి సాంబమూర్తి....



రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): శాసనసభ్యులు రాజఠాకూర్ మక్కాన్సింగ్ స్థానిక 25 డివిజన్ పద్మావతి కాలనీ వాసులకు కాలనీ అభివృద్ధి నా భాద్యత అని ఇచ్చిన మాట మేరకు, సుమారు 12 లక్షలతో యు.జి.డి. పనులు, 50 లక్షలతో సి సి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగింది. వారి ఆదేశాల మేరకు పూర్వ 45వ.డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి సాంబమూర్తి లు పనులు పర్యవేక్షించడం జరిగింది. కాలనీ వాసులు శాసనసభ్యులు కి ధన్యవాదములు తెలియజేసారు .ఈ కార్యక్రమం లో కాలనీ పెద్దలు, కాలనీ టీచర్స్, మహిళలు పాల్గొన్నారు.

## మహావీర్ ఆస్పత్రిలో గుండెపోటుతో

# ఎంబిబిఎస్ విద్యార్థిని మృతి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): వికారాబాద్ మహావీర్ ప్రవేట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న మేఘన గుండెపోటుతో మృతి నిన్న కళాశాలలోనే ఆడుతున్న సమయంలో నేలపై కుప్పకూలిన మేఘన హుటాహుటిన తోటి విద్యార్థులు ఆసుపత్రికు తరలించిన ఫలితం దక్కలేదు. వివరాలు సేకరించిన వికారాబాద్ పోలీసులు.

## విద్యుత్ చార్జీల పెంపు నిరసనగా 27న వైసిపి ఆందోళన



పొన్నూరు డిసెంబర్ 24. జనం రిపోర్టర్: వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ ఆదేశాల మేరకు ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా డిసెంబర్ 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ఆందోళన చేపట్టాలన్న పిలుపుమేరకు మంగళవారం పొన్నూరు వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త అంబటి మురళి పార్టీ శ్రేణులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడలు వంచి విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు వైయస్సార్సీపీతో కలిసి ఆందోళనలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీలతో పాటు మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



నందలూరు /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): మండలం లోని టంగుటూరు గ్రామపంచాయతీ లో భూ సమస్యల పరిష్కారం కోసం సోమవారం నాడు ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ గ్రామసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. పొలం ఉన్న ప్రతి రైతుకు రెవెన్యూ సదస్సులు ఎంతోఉపయోగకరమన్నారు. ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి అత్యధికంగా రెవెన్యూ సమస్యలు నమోదు అయ్యాయన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన విజయ శేఖర్ రెడ్డి కి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు శాలువాతో సత్కరించి పూలమాలవేసి స్వాగతం పలికారు. గత వైసిపి ప్రభుత్వంలో భూ హక్కు-భూరక్ష కార్యక్రమం పేరుతో అనేక తప్పులు జరిగాయి అని, ఆ తప్పులను సరిచేసేందుకు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమి ప్రభుత్వం అధికారులను గ్రామాలకే పంపుతోంది అని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు పరిష్కరిస్తోందనీ, రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం అని,పిటిషనర్లు కుటుంబ ధృవీకరణ పత్రాలు, భూ స్వాధీన ధృవీకరణ పత్రాలు మరియు తమ వ్యవసాయ భూములకు సంబంధించి సరిహద్దు వివాదాల పరిష్కారాలను రెవెన్యూ సమావేశాల ద్వారా పొందవచ్చని,రాష్ట్రవ్యాప్తంగా



డిసెంబరు 6 నుంచి జనవరి 8 వ తేదీలోపు సదస్సులు నిర్వహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ అవకాశం రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి అని మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యెద్దల విజయ సాగర్, నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన నరసయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, భువన బోయిన పెంచలయ్య, మదన్ మోహన పురం సర్పంచ్ చుక్క యానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, టంగుటూరు మాజీ ఎంపీటీసీ అక్బర్ ఖాన్, కుందా నెల్లూర్ నీటి సంఘం అధ్యక్షులు చుక్క కొండయ్య, టంగుటూరు తెదేపా మహిళ లీడర్ షేక్ షర్మిల,గుజ్జల ఈశ్వరయ్య, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు,జయచంద్ర రెడ్డి, టంగుటూరు కొండయ్య, అహమద్ భాష,మండెం నాగరాజు,ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## రాముని గుండాలపై 150 అడుగుల విగ్రహ భూమి పూజ నిర్మాణానికి పూజ చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్- మనాలి ఠాగూర్...





రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): రాముని గుండాలపై స్వయంభుగా వెలిసిన హనుమాన్ ఆలయ నిర్మాణానికి, తన వంతుగా కోటి రూపాయల నిధులు ఇస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం త్వరగా త్వరగా పూర్తిచేసే అందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం లలిత్ కుమార్, రామగుండం ఎస్సీ విజయేందర్, ఎన్టీపీసీ జిఎం, ఆర్ ఎఫ్ సి ఎల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ డివిజన్ ల అధ్యక్షులు ,తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్గొండ, టీఎస్ యుటిఎఫ్ ఆరోవ రాష్ట్ర విద్య వైజ్ఞానిక,28,29,30,వ తేదీనమహాసభలను విజయవంతం చేయండి ..!!

### ముఖ్య అతిథులుగా హాజరవుతున్న గుత్త సికిందర్ రెడ్డి శాసనమండలి చైర్మన్..!!

### టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం పిలుపు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టి ఎస్ యు టి ఎఫ్) ఆరవ మహాసభల సందర్భంగా విద్య వైజ్ఞానిక సదస్సును నల్గొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ నిర్వహిస్తున్నామని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం శనివారం వాల్ పోస్టర్ను విడుదల చేసిన సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలి చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాజీ ఐఏఎస్ గారు తెలంగాణ విద్య వ్యవస్థ వచ్చే మార్పులపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ గారు భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏమి జరుగుతుందో అనే అంశంపై కుమారి ఆయుష్ గోష్ ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి గారు జాతీయ విద్యా విధానం ప్రభుత్వం విద్యపై ప్రభావం అనే అంశంపై ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ శాసనసభ్యులు నినావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే దేవరకొండ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే నకిరేకల్ బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మిర్యాలగూడ మందుల సామిల్ ఎమ్మెల్యే తుంగతుర్తి కందుకూరి జైవీర్ రెడ్డి ఎమ్మెల్యే నాగార్జునసాగర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ నల్గొండ రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇవి నరసింహారెడ్డి ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇలా ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొననున్నారు ఈ మహాసభలకు జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సభలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు అధ్యాపకులకు కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల విద్యాసంస్థల తో పాటు సమావేశానికి హాజరవుతున్న వారందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓడి సౌకర్యాన్ని కల్పించిందని దీనిని ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ బాబురావు ,జిల్లా కార్యదర్శి టి పవన్ కుమార్ , రత్నం, వికారాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి రాములు, తిరుపతి ,నవాబ్ పెట్ దారూర్ .అధ్యక్షులు పి అజయ్ కుమార్ ,నవాపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్ ,పరమేష్ బంటారం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ప్రకాష్ నాయకులు వినోద్ ,ప్రభాకర్ శ్రీనివాస్ ,వెంకటయ్య రాజేష్ అశోక్ ,బాలయ్య ,వెంకటయ్య భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖని నాయ్యవాదులకు నూతనంగా

# గవర్నమెంట్ ప్లీడర్లు గా నియామకం....



రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): ఎమ్మెల్యే కార్యాలయం లో ఎమ్మెల్యే మాకాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నూతనంగా గవర్నమెంట్ ప్లీడర్లు గా అదనపు జిల్లా కోర్ట్ కు బి.శాంతను కుమార్ ని, జూనియర్ సివిల్ కోర్ట్ కు టి.సౌజన్య పాండు రంగా రావు లను తెలంగాణ ప్రభుత్వం చేత నియమించినందుకు, వారికి శాలువా



కప్పి నియమాకా కాపీలను ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసారు. రామగుండం లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. సతీష్ , ప్రధాన కార్యాదర్శ జవ్వాజి శ్రీనివాస్, రామగుండం లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్, సినియర్, జూనియర్ నాయ్యవాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేరోర్లు, అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి....

### తబితా ఆశ్రమం లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు.....

### క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఏ.సి.పి మడత రమేశ్....




రామగుండం /డిసెంబర్ 24(జనం రిపోర్టర్): డిసెంబర్ 25 న క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకుని మంగళవారం రామగుండం తబితా ఆశ్రమం లో" ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ" ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గోదావరిఖని ఏ.సి.పి మడత రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, నూతన వస్త్రాలను అందించి తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు సేవా గుణాన్ని, పరోపకారాన్ని పిల్లలు అంతా అలవర్చుకోవాలని , ఏసు క్రీస్తు ఆశయాలను ఆచరణలో పెడుతూ, ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవలు అందించి సమాజ మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఏసిపి రమేష్ చేతుల మీదుగా ఆశ్రమం పిల్లలందరికీ నూతన వస్త్రాలు, పిల్లలందరికీ కానుకలు తోపాటు రుచికరమైన భోజనాలు అందించడం జరిగిందని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి అర్జీ - 1 విటీసీ డిప్యూటి జి.ఎం డానియల్ , రామగుండం ఎస్.ఐ సంధ్య , అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఏఐటియుసి ఆర్జీ వన్ ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, మారుపల్లి నవీన్ కుమార్, యువజన నాయకుల బొడిగె భరత్, జీదుల సారంగపాణి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మేదరి శ్రీనివాస్, కాటుకోజుల నరేష్, దుబాయ్ జాన్, మరియు కళాకారిణి రెవెల్లి గీత, తో పాటు కవిత ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్రనాయక్ విమల తోపాటు తదితరులు పాల్గొన్నారు.



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ఆధార్ సేవలు వినియోగించుకొండి ఎంపీడీఓ గంగావతి

నార్పల **/డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలను అందించడానికి తేదీ 26-12-2024 నుండి 28-12-2024 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడుతున్నాయని నార్పల ఎంపీడీఓ గంగావతి తెలియజేశారు.మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ నమోదు,అప్డేట్ వంటి సేవలను పొందాలని ఎంపీడీఓ సూచించారు.ఆధార్ సేవలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలను సంప్రదించవచ్చు.

## రంగా రెడ్డి జిల్లా కొంగర లో భారీ ర్యాలీ లో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): ఏఐసీసీ పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ. ఈరోజు అనగా తేది 24-12-2024 ఉదయం 11:00 గం??లకురంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డిఆధ్వర్యంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ కొంగరలోని అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ , తొలకట్ట సత్య నారాయణ , చిలుకూరు రాజు , కుమార్ , నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐవిభాగం నాయకులు, యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు, మహిళ విభాగం నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మైనారిటీ సెల్ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు,పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని తక్కువ ధరకు కొని, అధిక ధరలకు అమ్ముకొని లాభలు ఘడిస్తున్న దాళారులు....

రామగుండం **/డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** ప్రభుత్వం వారు పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని అధిక ధరలకు అమ్ముకొని లాభపడుతున్న దేవనవేని సమ్మయ్య, రావుల రాజు లను ఎన్టీపీసీ ఎస్ ఐ టి. ఉదయ్ కిరణ్ సోమవారం ఉదయం 10:00 గంటల సమయంలో ఎన్టీపీసీ ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారం మేరకు, అదుపులోకి తీసుకొని నిందితుల వద్దనుండి రూ 7800 విలువగల రెండు క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం, రెండు టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ లను స్వాధీన పరచుకొని, ప్రజా పంపిణీ బియ్యాన్ని ఎం ఎల్ ఎస్ పాయింట్ పెద్దపల్లి కి అప్పగించి, నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది.

## వైయస్ఆర్ సీపీ పోరుబాట గోడ పత్రిక ఆవిష్కరించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ **/డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** నందిగామ పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు వైయస్ఆర్ సి పి పోరుబాట వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి రాగానే ఎన్నికల హామీని విస్మరించి నిరుపేదల నడ్డి విరిచేలా పెంచిన కూటమి ప్రభుత్వ విద్యుత్ చార్జీల బాధుడును నిరసిస్తూ..పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని కోరుతూ..వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైయస్ఆర్ సీపీ పోరుబాట కార్యక్రమం ను ఈ నెల 27 తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద అధికారులకు వినతిపత్రం సమర్పించడం, మరియు సబ్ స్టేషన్ ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నందిగామ నియోజకవర్గ వైయస్ఆర్సీపీ శ్రేణులను నిరసన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## ఖోఖో జట్టుకు ఎంపికైన విద్యార్థి



వేటపాలెం డిసెంబర్ 24 (జనం రిపోటర్) ఇంటర్ యూనివర్సిటి ఖోఖో జట్టుకు ఎంపికైన సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల విద్యార్థి సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థి జె.యన్.టి.యు కాకినాడ తరపున ఇంటర్ యూనివర్సిటిలో పాల్గొన్ ఖోఖో జట్టుకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు మంగళవారం సంయుక్తముగా తెలిపారు. ఇటీవల విజయవాడలో కాకినాడ జె.యన్.టి.యు నిర్వహించిన యూనివర్సిటి ఖోఖో జట్టు ఎంపికలలో కళాశాల యం.టెక్ విద్యార్ధి టి.యస్. శ్రీనివాస్ యూనివర్సిటి జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాఎం కె. జగదీష్ బాబు తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ, తమిళనాడు లో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటి ఖో ఖో పోటీలలో జె.యన్.టి.యు కాకినాడ తరుపున టి.యస్. శ్రీనివాస్ పాల్గొంటున్నట్లు కళాశాల పి డి అన్నం శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భముగా జరిగిన సభలో సౌత్తోజోన్ ఇంటర్ యూనివర్సిటి ఖో ఖో పోటీలలో టి.యస్ శ్రీనివాస్ జట్టు గెలుపొందాలని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్ధిని విద్యార్థులు ఆకాంక్షించారు.

## వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు పేరులేని పెట్రోల్ బంక్ నయా మోసానికి తెర.!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (జనం రిపోర్టర్): వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ ముందు పేరు లేని పెట్రోల్ బంక్ , నయా మోసానికి తెర !, కల్తీకి కేర్ ఆఫ్ అడ్రెస్ ఇదే పెట్రోల్ బంక్...ఎన్ని సార్లు ఏం జరిగినా



పట్టించుకునే నాథుడే లేదయే !, అధికారులు మముల్ల మత్తు లో వుండొచ్చు అని ప్రజల అభిప్రాయం చూస్తే నిజమే కాబోలు అనిపిస్తుంది. !? పెట్రోల్ బంక్ లో



పెట్రోల్ కు బదులు నీళ్లు పోచారని బాధితుల ఆరోపణ , ఏం చేసుకుంటారో చేసుకోండి అని పెట్రోల్ బంక్ యజమాని తనకు రాజకీయం ,రౌడీ అండదండలు పుష్కలంగా ఉన్నాయి అని ఎవరు ఏం చేసుకుంటారో చేసుకోండి...

## నందిగామ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన ఏసీపీ తిలక్



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ **/డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** నందిగామ పట్టణంలో పోలీస్ స్టేషన్ నందు మంగళవారం నాడు వార్షిక తనిఖీ సందర్భంగా గౌరవ ఎసిపి నందిగామ ఏ బి జి తిలక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వైవిఎల్ నాయుడు, ఎస్సై అభిమన్యు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీబీ తిలక్ మాట్లాడుతూ ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి మోసపోకుండా ఉండాలని అలానే ప్రజలు ఏదైనా ఇబ్బంది కలిగి పోలీస్ స్టేషన్ కి వస్తే త్వరితగతిన సానుకూలంగా స్పందించి చట్టపరమైనటువంటి చర్యలు వెంటనే తీసుకోవాలని తెలియజేశారు.

## వాహనాలపై నమోదైన కేసులకు చలానాలను తక్షణమే కట్టాలి : ఎస్సై బోనగిరి రాజు







ఎన్టీఆర్ జిల్లా,కంచికచర్ల **/డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** గతంలో వాహనాలపై నమోదైన కేసులకు చాలానాలను తక్షణమే కట్టాలని ఎస్సై బోనగిరి రాజు హెచ్చరించారు.వాహనాల పై పెండింగ్ లో ఉన్న చలానా లు ఫోన్ ద్వారా గాని మీసేవ ద్వారా కట్టుకునే అవకాశం ఉందని కనుక వెంటనే చలనాలు చెల్లించాలని వాహనదారులకు ఎస్సై రాజు తెలియజేశారు.మండల కేంద్రమైన కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులకు పోలీసు వారి తనిఖీలలో చలానాలు పెండింగ్ ఉన్నట్లయితే వాహనాలను తప్పనిసరిగా సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై బోనగిరి రాజు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని త్రిబుల్ డ్రైవింగ్ అతివేగం చేయరాదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రోడ్డు ప్రమాదానికి గురికాకుండా నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ద్విచక్ర వాహనదారులకు తెలియజేశారు. మరియు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని,డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువీకరణ పత్రాలు ఇన్సూరెన్స తప్పనిసరి ఫోర్సులో ఉంచుకోవాలని సూచించారు.ఎవరైనా రోడ్డు నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చట్టరీత్యా చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రధాన రహదారిపై బస్టాండ్ సెంటర్ నుండి వాహనాలను సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బోనగిరి రాజు పోలీస్ సిబ్బంది ఎస్ బి అధికారి వినయ్ తుల్లా మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



నార్పల **/డిసెంబర్ 24(జనం రిపోర్టర్):** శింగనమల నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు జననం శాంతికి సంకేతమని,తన జీవితం,మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని తెలిపారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ, సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఎమ్మెల్యే ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం అని ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని ఎమ్మెల్యే తెలియజేశారు.

## వాళ్లకు ఉచిత వైద్యం అందించాల్సిందే

### ఢిల్లీ హైకోర్టు సంచలన ఆదేశాలు




న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. అత్యాచారం, యాసిడ్ దాడులు, లైంగిక దాడులు, పోక్సో (లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ) కేసుల బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం పొందేందుకు అర్హులని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించారు. మంగళవారం తండ్రి కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆరోపిస్తూ దాఖలైన పోక్స్ కేసు ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ధర్మాసనం పై విధంగా వ్యాఖ్యానించింది. అత్యాచారం, యాసిడ్ దాడి బాధితులకు ఉచిత వైద్యం అందించాలని, అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పనిచేసే సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు నర్సింగ్‌హోమ్‌లు తప్పని సరిగా ఈ ఆదేశాలను పాటించాలని జస్టిస్ ప్రతిభా ఎం. సింగ్ జస్టిస్ అమిత్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. అలాగే పోక్సో సంబంధిత కేసుల్లో.. బాధితులకు తక్షణ వైద్య సంరక్షణ, అవసరమైన సేవలు అందించాలని సూచించింది. బాధితులకు అందించే ఉచిత వైద్యంలో ప్రథమ చికిత్స, రోగ నిర్ధారణ, ఇన్‌పేషెంట్ కేర్, ఔట్ పేషెంట్ ఫాలో అప్‌లు, రోగనిర్ధారణ, సంబంధిత పరీక్షలు, అవసరమైతే శస్త్రచికిత్సలు, ఫిజకల్,మెంటల్ కౌన్సెలింగ్,ఫ్యామిలీ కౌన్సిలింగ్ సైతం వస్తాయని కోర్టు స్పష్టం చేసింది.

## అమిత్ షా వ్యాఖ్యలు: కౌన్సిలర్ల డిష్యూం..

### డిష్యూం.. 20ని. వీడియో వైరల్

చండీగఢ్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల వేడి ఇంకా చల్లారలేదు. ఈలోపు.. మంగళవారం చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం రసాభాసగా మారింది. షా వ్యాఖ్యల నేపథ్యంతో.. కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత వారం రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలతో అమిత్ షా రాజీనామా చేయాలంటూ చండీఘడ్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లు తమ ఆమోదాన్ని తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ కౌన్సిలర్లు జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో బీఆర్ అంబేద్కర్‌కు అవమానం జరిగిందని ఆరోపించారు. దీంతో కౌన్సిలర్లు మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. దాదాపు 20 నిమిషాల పాటు కౌన్సిలర్లు భౌతికంగా కలబడ్డారు. అయితే జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో రిటర్నింగ్ అధికారి, నామినేటడ్ కౌన్సిలర్ అనిల్ మసీహ్ వివాదాస్పదంగా వ్యవహరించారు. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసేందుకు ఉద్దేశపూర్వంగా వ్యవహరించారని స్పష్టంగా తేలింది. దీనిపై సుప్రీం కోర్టు అనిల్ మసీహ్‌పై అంక్షితలు వేసింది. మున్సిపల్ సమావేశంలో బీజేపీ నుంచి నామినేటెడ్ కౌన్సిలర్‌గా ఉన్న అనిల్ మసీహ్‌ను కాంగ్రెస్ కౌన్సిలర్లు నాటి ఘటనను ప్రస్తావిస్తూ ఎన్నికల దొంగ అంటూ సంభోదించారు. బదులుగా అనిల్ మసీహ్ సైతం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై బయట తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఘర్షణకు దారి తీసింది.

## తీవ్ర అల్పపీడనం - కోస్తా జిల్లాలకు భారీ వర్షాల సూచన



అమరావతి : బంగాళాఖాతంలో కొనసాగుతోన్న తీవ్ర అల్పపీడనం కారణంగా ఏపీ రాష్ట్రంలో కోస్తా జిల్లాలకు భారీ వర్షాల ముప్పు పొంచి ఉందని, ఏపీ, ఉత్తర తమిళనాడు తీరాల వైపు అల్పపీడనం పయనిస్తుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇది మళ్లీ బలపడుతుందా లేక బలహీనపడుతుందా అనే దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం తీరానికి సమీపంలో కదులుతున్న నేపథ్యంలో మేఘాలు కమ్ముకుని, చలిగాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో నేటి నుంచి గురువారం వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది. బుధవారం బాపట్ల, పల్నాడు, ప్రకాశం, పొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రంలో గరిష్ఠంగా గంటకు 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తున్న నేపథ్యంలో బుధవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ కేంద్రం సూచించింది. రాష్ట్రంలోని కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం సహా తమిళనాడులోని వివిధ పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి.

## బిల్ క్లింటన్‌కు అస్వస్థత



వాషింగ్టన్ (అమెరికా) : అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ (78) అస్వస్థతకు గురయ్యారు. ఆయన వాషింగ్టన్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని క్లింటన్ వ్యక్తిగత సిబ్బంది వెల్లడించారు. బిల్ క్లింటన్ జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని అన్నారు. తనకు అందుతున్న వైద్య సేవల పట్ల క్లింటన్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. క్రిస్మస్ నాటికి ఆయన ఇంటికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా బిల్‌క్లింటన్ రెండు సార్లు (1993-2001) పనిచేశారు. 2001 తర్వాత వైట్‌హౌస్‌ను వీడిన ఆయన తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు.2004లో తీవ్ర ఛాతీ నొప్పి, శ్వాసకోస సమస్యలు రావడంతో ఆయనకు నాలుగుసార్లు బైపాస్ సర్జరీ చేశారు. ఏడాది తర్వాత ఊపిరితిత్తులు మళ్లీ దెబ్బతినడంతో తిరిగి ఆస్పత్రిలో చేర్పించారు.2010లో గుండె సంబంధిత సమస్య రావడంతో మరోసారి శస్త్రచికిత్స చేసి రెండు స్టెంట్లు అమర్చారు. తర్వాత కొద్ది రోజులకు ఆయన పూర్తిగా కోలుకున్నారు.ఇటీవల 2021లో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స తీసుకున్నారు.నవంబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో డెమోక్రట్ల తరఫున ఆయన చురుకుగా ప్రచారం నిర్వహించారు.

## కల్లోల కాంగ్రెస్ పాలనలో.. ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నల ఆందోళనలు

**కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


**రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే**

**కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించాం**



హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 2040కల్లా చంద్రుడి మీదకు భారత వ్యోమగామి




ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2040 నాటికి చంద్రునిపై భారత వ్యోమగాములను పంపాలనే లక్ష్యంతో భారత్ అంతరిక్ష పరిశోధనలపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఇందుకోసం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇస్రో కోసం రికార్డు స్థాయిలో రూ. 31,000 కోట్ల నిధులను కేటాయించేందుకు ఆమోదించినట్లు తెలిపారు. తద్వారా రాబోయే 15 ఏళ్లలో చంద్రునిపై భారత వ్యోమగాములను పంపే ప్రయత్నాలకు అడుగులు పడినట్లు వెల్లడించారు. 'అంతరిక్ష పరిశోధనల్లో మేం ఈ ఏడాది అపూర్వ విజయాల్ని సాధించామని నమ్ముతున్నాం. అంతేకాదు అంతరిక్ష పరిశోదనల్లో ప్రధాని మోదీ కృషిని ప్రస్తావించారు. చరిత్రలో తొలిసారి రాబోయే 25 సంవత్సరాల్లో చేయాల్సిన ప్రయోగాలకు సంబంధించిన రోడ్ మ్యాప్‌ను ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు' ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ జాతీయ మీడియా ఇంటర్వ్యూలో చెప్పారు. ఇందులో భాగంగా, 2035 నాటికి భారత్‌కు సొంతంగా స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తుంది. అంతకంటే ముందు 2028లో స్పేస్ స్టేషన్ మాడ్యూల్‌ను ప్రారంభించడం, 2035లో ఏర్పాటు చేయనున్న స్పేస్ స్టేషన్‌కు కార్యచరణను సిద్ధం చేయడం, 2040 నాటికి చంద్రునిపై భారతీయ వ్యోమగాముల్ని పంపే లక్ష్యాలు తమ విజన్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్




## 'అమెరికా అండర్ 19 జట్టు'..

## తెలుగమ్మాయే కెప్టెన్..

అందరూ భారతీయులే క్రికెట్లో అమెరికా.. కాదు.. కాదు.. 'క్రికెట్లో భారతీయ అమెరికన్ జట్టు' అనాలేమో..? ఎందుకంటే.. మొన్నటికి మొన్న ఆరు నెలల కిందట జరిగిన టి20 ప్రపంచ కప్ లో అమెరికా జట్టులో సగంమంది పైగా భారతీయ మూలాలున్నవారే. ఇప్పటికే భారత్ అండర్-19 ప్రపంచ కప్ (2012) విజేత జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన ఉన్ముక్త్ చంద్, న్యూజిలాండ్ మాజీ ఆల్ రౌండర్ కోరె అండర్సన్ వంటి వారు అమెరికా జాతీయ జట్టుకు ఆడుతున్నారు. గుజరాత్ కు రంజీలాండిన మోనాక్ పటేల్ ఏకంగా అమెరికా కెప్టెన్ కావడం విశేషం. కుర్రాళ్లలోనూ.. అమెరికా జాతీయ జట్టులోనే కాదు.. కుర్రాళ్ల జట్టులోనూ అత్యధికులు భారతీయ సంతతి వారే. గత 2 దశాబ్దాల్లో భారత్ నుంచి వలస వెళ్లి అగ్రరాజ్యంలో స్థిరపడినవారికి పుట్టిన పిల్లలు అమెరికా పౌరులు.. అక్కడి జాతీయ జట్లకు ఆడుతున్నారు. తాజాగా అమెరికా అండర్ 19 మహిళల జట్టును పరిశీలిస్తే అందరూ భారతీయులే లేదా భారతీయ మూలాలున్నవారే. మనమ్మాయే కెప్టెన్ అమెరికా అండర్ 19 మహిళల జట్టు కెప్టెన్ గా నియమితురాలైంది కొలాన్ అనికా రెడ్డి. జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు మలేసియాలో ఈ ప్రపంచ కప్ జరగనుంది. ఇక ఇదే జట్టులోని వారంతా భారతీయులే. వారి పేర్లను చూస్తుంటే ఈ విషయం తెలిసిపోతుంది. మొత్తం 15 మందీ భారతీయులే అమెరికా అండర్ జట్టు కెప్టెన్ అనికారెడ్డి కాగా, వైస్ కెప్టెన్ అదితిబా చూడసమా వ్యవహరించనున్నారు. పగిడ్యాల చేతనారెడ్డి, చేతన జి.ప్రసాద్, దిశా దింగ్రా, ఇసానీ మహేష్ వాఘేలా, లేఖా హనుమంత్ శెట్టి, మాహీ మాధవన్, నిఖార్ పింకూ దోషీ, పూజా గణేష్, పూజా షా, రితూ ప్రియా సింగ్, ఇమ్మడి శాన్వి, శాషా వల్లభనేని, సుహానీ తదానీ. కొసమెరుపు: నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ లుగా ఎంపికైన మిథాలీ పట్వర్ధన్, తరుణమ్ చోప్రా, వర్షిత జంబూలా కూడా భారతీయ మూలాలున్నవారే.



## ఏంటి రోహిత్ భయ్యా?

## ఆఖరికి అతడి చేతిలో కూడా ఔటయ్యావు

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా డిసెంబర్ 26 నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం టీమిండియా ఆటగాళ్లు తీవ్రంగా చెమటోడుస్తున్నారు. ఈ బ్యాక్సింగ్ డే టెస్టులో ఎలాగైనా గెలిచి సిరీస్‌లో ఆధిక్యం సంపాదించాలని భారత జట్టు పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్. ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడిన కెప్టెన్ రోహిత్ శర్మ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. అతడు తిరిగి తన ప్రాక్టీస్‌ను ప్రారంభించాడు. అయితే తన ప్రాక్టీస్ తిరిగి మొదలుపెట్టిన హిట్‌మ్యాన్.. పార్ట్ టైమ్ బౌలర్ దేవ్‌దత్ పడిక్కల్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ కావడం గమనార్హం. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇది చూసిన నెటిజన్లు "ఏంటి రోహిత్ భయ్యా అతడి బౌలింగ్‌లో కూడా ఔట్ అయ్యావు" అంటూ కామెంట్లు చేస్తున్నారు.

ఒకే ఒక్క హాఫ్ సెంచరీ..

కాగా ఈ సిరీస్‌లో ఇప్పటివరకు రెండు టెస్టులు ఆడిన రోహిత్ శర్మ దారుణ ప్రదర్శన కనబరిచాడు. మూడు ఇన్నింగ్స్‌లలో కేవలం హిట్‌మ్యాన్ కేవలం 19 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఒక్క సిరీస్ మాత్రమే కాకుండా గత ఏడాదిగా రోహిత్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. తనచివరి 10 ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ కేవలం ఒక్క అర్ధ సెంచరీ మాత్రమే చేశాడు. అందులో ఆరుసార్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే రోహిత్ పరిమితమయ్యాడు. కనీసం ఆస్ట్రేలియాతో ఆఖరి రెండు మ్యాచ్‌లలోనైనా రోహిత్ రాణించాలని అతడి అభిమానులు కోరుకుంటున్నారు.

## శ్రేయస్ అయ్యర్ విధ్వంసం..

## తిలక్ వర్మకు చేదు అనుభవం



విజయ్ హజారే ట్రోఫీ 2024-25 సీజన్‌లో ముంబై జట్టు తొలి గెలుపు నమోదు చేసింది. అహ్మదాబాద్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్‌ను మూడు వికెట్ల తేడాతో ఓడించింది. కాగా దేశవాళీ వన్డే టోర్నమెంట్ %ఎను%లో భాగంగా గ్రూప్-'సి'లో ఉన్న ముంబై తమ తొలి మ్యాచ్‌లో కర్ణాటకతో తలపడింది. అయితే, ఈ లిస్ట్-'ఏ' మ్యాచ్‌లో ముంబై సారథి శ్రేయస్ అయ్యర్ విధ్వంసకర శతకం(55 బంతుల్లో 114 నాటౌట్) బాదినా ఫలితం లేకపోయింది. కర్ణాటక చేతిలో ఏడు వికెట్ల తేడాతో ముంబై పరాజయం చవిచూసింది. ఈ క్రమంలో హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మాత్రం ముంబై ఎటువంటి పొరపాట్లకు తావివ్వలేదు.

టాస్ గెలిచిన ముంబై.. తిలక్ వర్మ డకౌట్

నరేంద్ర మోదీ స్టేడియం 'బి' గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు.. ముంబై బౌలర్ల ధాటికి 169 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు తన్మయ్ అగర్వాల్(64), అభిరథ్ రెడ్డి(35) రాణించినా.. కెప్టెన్ తిలక్ వర్మ(0) మరోసారి విఫలమయ్యాడు. ఇక మిడిలార్డర్‌లో అలెగాని వరుణ్ గౌడ్(1), రోహిత్ రాయుడు(1) పూర్తిగా నిరాశపరచగా.. వికెట్ కీపర్ బ్యాటర్ అరవెల్లి అవినాశ్(52) అర్ధ శతకంతో సత్తా చాటాడు. మిగతా వాళ్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో హైదరాబాద్ 38.1 ఓవర్లలోనే ఆలౌట్ అయింది. ముంబై బౌలర్లలో స్పిన్నర్ అథర్వ అంకోలేకర్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. ఆయుశ్ మాత్రే మూడు వికెట్లు పడగొట్టాడు.

105/7.. ఓటమి అంచుల్లో ఉన్న వేళ

అదే విధంగా తనుష్ కొటియాన్ రెండు, శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబైకి ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్లు అంగ్‌క్రిష్ రఘువంశీ(19), ఆయుశ్ మాత్రే(28) నిరాశపరచగా.. హార్దిక్ తామోర్(0), సూర్యాంశ్ షెడ్గే(6), అథర్వ అంకోలేకర్(5), శార్దూల్ ఠాకూర్(0) పూర్తిగా విఫలమయ్యారు. ఇక ఎనిమిదో స్థానంలో వచ్చిన టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(18) కూడా చేతులెత్తేశాడు. దీంతో ముంబై 105 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన వేళ తొమ్మిదో స్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు.

అయ్యర్ ధనాధన్.. తిలక్ సేనకు చేదు అనుభవం

మరో ఎండ్ నుంచి తనుష్ కొటియాన్(37 బంతుల్లో 39 నాటౌట్) సహకారం అందించగా.. అయ్యర్ ధనాధన్ దంచికొట్టాడు. కేవలం 20 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 220కి పైగా స్ట్రైక్‌రేటుతో 44 పరుగులతో దుమ్మురేపాడు. ఈ క్రమంలో 25.2 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసిన ముంబై.. తిలక్ సేనపై జయభేరి మోగించింది. ఇక జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ముంబై ఆల్‌రౌండర్ తనుష్ కొటియాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. కాగా ముంబై తమ తదుపరి మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్‌తో గురువారం మ్యాచ్ ఆడనుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ముగిసిన దేశీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్‌ను శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని ముంబై జట్టు గెలుచుకున్న విషయం తెలిసిందే.

## అవార్డుల కోసం అడుక్కోవాలా?: మండిపడ్డ మనూ భాకర్ తండ్రి



మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు నామినీల జాబితాలో తన కూతురు పేరు లేకపోవడం పట్ల షూటర్ మనూ భాకర్ తండ్రి రామ్ కిషన్ భాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్ పట్ల అవమానకర రీతిలో ప్రవర్తించడం సరికాదని మండిపడ్డారు. దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసిన ప్లేయర్ కూడా అవార్డుల కోసం అడుక్కోవాలా?.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా క్రీడాకారులను సమున్నత రీతిలో గౌరవించేందుకు భారత ప్రభుత్వం ఏటా పురస్కారాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. వీటిలో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు అన్నింటికంటే అత్యున్నత పురస్కారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని పన్నెండు మంది సభ్యులతో కూడిన జాతీయ స్పోర్ట్స్ డే కమిటీ ఖేల్ రత్న అవార్డుల నామినీల పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం. అయితే, ఇందులో మనూ భాకర్‌కు మాత్రం చోటు దక్కలేదు. భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్, డ్రాగ్ ఫ్లికర్ హర్మన్‌ప్రీత్ సింగ్‌తో పాటు పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ పేర్లను అవార్డు కోసం నామినేట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై వివాదం చెలరేగగా.. మనూ భాకర్ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోలేదని క్రీడా శాఖ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.

అవార్డుల కోసం అడుక్కోవాలా?

ఈ నేపథ్యంలో మనూ తండ్రి రామ్ కిషన్ భాకర్ ఘాటుగా స్పందించారు. "ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచినప్పటికీ.. అవార్డుల కోసం అడుక్కోవాలా? ఒక ప్రభుత్వ అధికారి నిర్ణయం తీసుకుంటే.. కమిటీ సభ్యులంతా సైలెంట్‌గా ఉంటారా? వారు తమ అభిప్రాయాలను బయటకు చెప్పరా? అథ్లెట్లను ప్రోత్సహించే విధానం ఇదేనా? నాకైతే ఏం అర్థం కావడం లేదు. మేము అవార్డు కోసం అప్లై చేశాము. కానీ కమిటీ నుంచి ఎలాంటి సమాధానం లేదు. పిల్లలను తల్లిదండ్రులు క్రీడల్లో ప్రోత్సహించాలా లేదంటే.. ప్రభుత్వంలో ఐఆర్ఎస్ ఆఫీసర్లు అవ్వమని బలవంతం చేయాలా?" అంటూ స్పోర్ట్స్ తక్‌తో మాట్లాడుతూ రామ్ కిషన్ భాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ప్యారిస్ ఒలింపిక్స్-2024లో 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ వ్యక్తిగత, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో మనూ భాకర్ కాంస్య పతకాలు సాధించింది. తద్వారా స్వాతంత్ర్యం తర్వాత ఒకే ఒలింపిక్ ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత ప్లేయర్‌గా 22 ఏళ్ల ఈ హర్యానా అథ్లెట్ చరిత్ర సృష్టించింది.

# స్కూల్ ఈవెంట్లో జాన్వీ వింత వేషం?




జాన్వీ కపూర్ ఇటీవల %-%దేవర%-% చిత్రంతో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు 400కోట్లు వసూలు చేసింది. తన తల్లిగారైన శ్రీదేవిని పెద్ద స్టార్ ని చేసిన పరిశ్రమలో ఇంత పెద్ద గ్రాండ్ స్టార్ట్ జాన్వీలో ఆనందం నింపింది. తదుపరి మరో టాలీవుడ్ అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న స్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ నటిస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా టాలీవుడ్ అగ్ర హీరోల సరసన ఈ బ్యూటీ అవకాశాలు అందుకుంటోంది. అదే సమయంలో జాన్వీ కపూర్ ముంబైలో ర్యాంప్ షోలు, ఈవెంట్లలోను అదరగొడుతోంది. తాజాగా ముంబైలో అత్యంత వైభవంగా జరుగుతున్న ధీరూభాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలో జాన్వీ కపూర్ కళ్లుచెదిరే ట్రీటిచ్చింది. ఈ బ్యూటీ మిరుమిట్లు గొలిపే డిజైనర్ దుస్తుల్లో మెరుపులు మెరిపించింది. మిరుమిట్ల పింక్ కలర్ మినీ డ్రెస్ లో జాన్వీ చాలా అద్భుతంగా కనిపించింది. మెరిసే హీల్స్ మెరిసే గ్లామ్ మేకప్‌తో అందరి దృష్టిని తనవైపు తిప్పేసుకుంది. అయితే ఒక స్కూల్ ఈవెంట్లో ఈ తరహా వస్త్రధారణ సరికాదని కొందరు నెటిజనులు భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఇదే ఈవెంట్ లో పలువురు అందాల భామలు గ్లామరస్ దుస్తుల్లో కనిపించినా జాన్వీ కొంత హై ఎండ్ గ్లామర్ ని ఎలివేట్ చేసే దుస్తుల్లో కనిపించిందని వాదిస్తున్నారు. ఇదేమీ రెగ్యులర్ ర్యాంప్ షో కాదు.. ఫ్యాషన్ షో అసలే కాదు. పేరెంట్‌తో కలిసి పిల్లలు ఒక ఆహ్లాదకర వాతావరణంలో ఈవెంట్ ని తిలకించే సందర్భం. ఇలాంటి వేదికకు కూడా జాన్వీ ఇంత గ్లామరస్‌గా రావాలా? అంటూ ప్రశ్నిస్తున్నారు కొందరు. ప్రస్తుతం జాన్వీ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. అంబానీ స్కూల్‌లో చదవలేదు: ఆసక్తికరంగా జాన్వీ కపూర్ తాను ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. ముంబైలోని ఎకోల్ మోండియాల్ వరల్డ్ స్కూల్‌లో చదువుకున్నానని, అయితే ప్రతిష్టాత్మక అంబానీ స్కూల్‌లో చదివిన తన స్నేహితుల కారణంగా తాను కూడా అదే స్కూల్ లో చదివానని అనుకుంటారని కూడా తెలిపింది. బాలీవుడ్ లో చాలామంది స్టార్ కిడ్స్ అంబానీ స్కూల్ లోనే విద్యాభ్యాసం సాగిస్తున్నారు. ఆ తర్వాత మాస్టర్స్ కోసం విదేశాల బాట పడుతున్నారు.





# జీవితంలో స్పీడ్ బ్రేకర్లు గుంతల పై స్టార్ హీరో

జీవితాన్ని తాను డ్రైవింగ్ చేయడానికి ఇష్టపడే రోడ్లతో, మలుపులు ఎత్తుపల్లాలతో పోల్చాడు దుల్కార్ సల్మాన్. తన భార్య అమల్ సూఫియాతో 13ఏళ్ల ప్రయాణాన్ని అతడు విశ్లేషిస్తూ ఒక సుదీర్ఘ నోట్ రాసాడు. నేడు 13వ పెళ్లి రోజు సందర్భంగా దుల్కార్ రాసిన నోట్ చాలా అంతర్గత విషయాలను నర్మగర్భంగా వెల్లడించింది. / ప్రేమ ఇప్పటికీ ఉందని చెప్పడానికి నిదర్శనం నా భార్య.. నేను ఉన్నంత వరకు ఆమెతోనే ప్రయాణం అంటూ ఎమోషనల్ నోట్ రాసాడు. వైఫ్ అమల్‌తో రొమాంటిక్ ఫోటోలను షేర్ చేసిన దుల్కర్ క్యాప్షన్ తమ అందమైన జీవిత ప్రయాణం గురించి చెబుతూ... ఒకరినొకరు భార్యాభర్తలు అని పిలుచుకోవడం నుండి .. తల్లిదండ్రులుగా పిలుపు అందుకునే స్థాయికి వారు ఎలా ఎదిగారో తెలిపాడు. జీవితం నేను డ్రైవ్ చేయడానికి ఇష్టపడే రోడ్లతో సమానం. ఎన్నో మలుపులు.. హెచ్చు తగ్గులు ఎదురయ్యాయని అతడు నోట్‌లో రాసాడు. జీవితంలో కొన్నిసార్లు స్పీడ్ బ్రేకర్లు గుంతలు ఉంటాయని, అయితే అందమైన బాటలో అద్భుతమైన వ్యూతో మృధువైన రోడ్లను కూడా జీవితం అందిస్తుందని దుల్కర్ పేర్కొన్నారు. సుఫియా తన పక్కన ఉంటే ఎలాంటి సవాల్‌ని అయినా అధిగమించగలనని .. లక్ష్యాలను చేరుకోగలనని దుల్కర్ నమ్మకాన్ని వ్యక్తం చేశాడు. దుల్కర్-అమల్ జంటకు సినీపరిశ్రమ స్నేహితులు, బంధువుల నుంచి పెళ్లి రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. టోవినో థామస్ దంపతులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదితి రావ్ హైదరీ కూడా కొన్ని రెడ్ హార్ట్ ఎమోజీలను షేర్ చేసి ప్రేమ జంటను ఆకాశానికెత్తేసింది. దుల్కర్ సల్మాన్ 22 డిసెంబర్ 2011న అమల్ సూఫియాను పెళ్లి చేసుకున్నారు. 2017లో వారు తమ మొదటి బిడ్డ మరియం అమీరా సల్మాన్ కు స్వాగతం పలికారు. దుల్కర్ నటించిన లక్కీ భాస్కర్ ఇటీవలే విడుదలై బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అతడి నటనకు ప్రశంసలు కురిసాయి. తెలుగులో ఓకే బంగారం, సీతారామం, మహానటి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించిన దుల్కర్ సల్మాన్ కి నిత్యామీనన్ తో ఎఫైర్ ఉందన్న ప్రచారం సాగింది. కానీ ఆ తర్వాత అవన్నీ రూమర్లు అని అభిమానులకు స్పష్టత వచ్చింది. దుల్కర్ - నిత్యా మీనన్ కలిసి ఐదు చిత్రాల్లో జంటగా నటించారు.



# మినీ డ్రెస్ లో ఇనయా.. ఆ క్యాప్షన్ కు కారణమేంటో!



బిగ్ బాస్ బ్యూటీ ఇనయా సుల్తానా గురించి అందరికీ తెలిసిందే. డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మతో చేసిన వీడియోతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన ముద్దుగుమ్మ.. ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఆ తర్వాత బిగ్ బాస్ హౌస్ లో అడుగుపెట్టి మరింత పాపులారిటీ దక్కించుకున్న ఆమె.. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ పిక్స్ షేర్ చేసే ఇనయాకు వేరే లెవెల్ ఫ్యాన్ బేస్ ఉంది. తన అందాల ఆరబోతతో మాయ చేసే అమ్మడు.. తన ఫాలోవర్స్ ను రోజురోజుకు పెంచుకుంటోంది. హీటు పుట్టించే పిక్స్ తో ఇనయా సందడి మాములుగా ఉండదు. సెగలు రేపే అందాలతో.. మైమరిపించే స్టిల్స్ తో ఓ రేంజ్ లో అలరిస్తుంటోంది అమ్మడు. తాజాగా కొత్త పిక్స్ ను షేర్ చేసిన ఇనయా.. ఇంట్రెస్టింగ్ క్యాప్షన్ ఇచ్చింది. బ్లాక్ కలర్ మినీ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. క్రేజీ సెల్ఫీలను పోస్ట్ చేసింది. ఒక్కో పిక్.. ఓ రేంజ్ లో ఉందనే చెప్పాలి. తన క్యూట్ ఎక్స్ప్రెషన్స్ తో.. అదిరిపోయే అందంతో ఆకట్టుకుంటోంది. సింపుల్ గా చెప్పాలంటే.. తన



పిక్స్ తో నెట్టింట హీటు పుట్టిస్తోంది ఇనయా. "రెండు విషయాలు నేను మళ్ళీ అనుభవించకూడదనుకుంటున్నాను.. హార్ట్ బ్రేకెన్, డీప్ లవ్" అంటూ రాసుకొచ్చింది. దీంతో అమ్మడు క్యాప్షన్ వెనుక అర్థమేంటోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే ఇటీవల తన ప్రియుడిని అందరికీ పరిచయం చేసింది అమ్మడు. జిమ్ ట్రైనర్ గౌతమ్ కొప్పిశెట్టితో లవ్ లో ఉన్నట్లు తెలిపింది. గౌతమ్ దిగిన కొన్ని పిక్స్ షేర్ చేసి.. సంతోషం వ్యక్తం చేసింది. ఇప్పుడు క్యాప్షన్ అలా పెట్టడంతో రీజన్ ఏంటోనని డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ తో మోడలింగ్ ఫీల్డ్ లో ఎంట్రీ ఇచ్చిన ఇనయా.. తక్కువ టైమ్ లో ఎక్కువ పాపులర్ అయింది. ఆ తర్వాత ఆమెకు మెల్లగా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. ఏవం జగత్ మూవీతో హీరోయిన్ గా మారిన ఇనయా.. బుజ్జి ఇలారా, నట రత్నాలు, యద్భావం తద్భవతి వంటి పలు సినిమాల్లో యాక్ట్ చేసింది. కానీ అనుకున్న స్థాయిలో గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. బిగ్ బాస్ తర్వాత ఇనయాకు సినిమాల్లో మంచి అవకాశాలు వస్తాయని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. అయినా తగ్గేదేలే అన్నట్టు సోషల్ మీడియాలో తన గ్లామర్ టాలెంట్ తో అందరినీ మెప్పిస్తోంది బ్యూటీ.

# గోవా బీచ్‌లో ఆలయ బికినీ సెలబ్రేషన్

ఆలయ ఎఫ్ పరిచయం అవసరం లేదు. ప్రఖ్యాత నటి పూజా భేడి కుమార్తె. నేటితరం నటవారసురాళ్లలో ప్రతిభావంతమైన నటిగా పేరు తెచ్చుకుంది. కెరీర్‌లో ఆరంగేట్ర సినిమాలతోనే నటిగా నిరూపించిన ఆలయ ఫర్నిచర్‌వాలా ఫిట్ నెస్ ఫ్రీక్ గాను అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నిరంతరం యోగా భంగిమలను ప్రదర్శిస్తూ, జిమ్‌లో ఫిట్‌నెస్ సవాళ్లను స్వీకరించిన ఫోటోలు, వీడియోలను ఇన్ స్టాలో షేర్ చేస్తోంది. గత నెల ఆలయ ఒక వీడియోను పోస్ట్ చేసింది. దీనిలో వృశ్చికాసనంలో కనిపించింది. క్రమం తప్పక యోగా, జిమ్ చేస్తుంది ఈ యువనటి. ఇప్పుడు అందుకు భిన్నంగా సూర్యాస్తమయాన్ని ఆస్వాధిస్తూ గోవా బీచ్ వాటర్స్ లో సెల్ఫ్ డ్రైవ్ మోడ్ లో కనిపించింది. అయితే ఆలయ సముద్రంలో నది కలిసే చోట ఇలా పాడిల్ బోర్డ్ పై ప్రయాణిస్తూ ఆశ్చర్యపరిచింది. ఈ బోర్డ్ ని తనకు తానుగానే డ్రైవ్ చేస్తూ ముందుకు సాగుతోంది. ఇది నిజంగా సాహసంతో కూడుకున్న ప్రయాణం. కానీ ఆలయ ఎంతో ధైర్యంగా దీనిని సాధ్యం చేసి చూపిస్తోంది. స్టాండ్-అప్ ప్యాడిల్‌బోర్డ్ పై ఆలయ ఫిట్ అండ్ టోన్డ్ లుక్ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. చుట్టూ పరిసరాల్లో అందమైన ప్రకృతి శోభాయమానంగా కనిపిస్తోంది. ఈ అడ్వెంచర్ ట్రిప్ లో ఆలయ ఎఫ్.వైట్ బికినీ ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నిజానికి ఆలయ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్ ని ఈ బికినీ ఎలివేట్ చేసింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... అలయ.ఎఫ్ చివరిగా రాజ్‌కుమార్ రావు నటించిన %-%శ్రీకాంత్%-% అనే బయోపిక్‌లో కనిపించింది. అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ నటించిన %-%బడే మియాన్ చోటే మియాన్%-% చిత్రంలో కూడా కనిపించింది. తదుపరి ఆదర్శ్ గౌరవ్ చిత్రం %-%ఖో గయే హమ్ కహాఁ%-% సీక్వెల్ లోను నటిస్తోంది. అనన్య పాండే, సిద్ధాంత్ చతుర్వేదిలతో కలిసి ఈ చిత్రంలో నటించనుంది.



### తల్లిదండ్రుల నేపథ్యం...

ఆలయ నేపథ్యం పరిశీలిస్తే...అలయ ఎఫ్ 28 నవంబర్ 1997న లాస్ ఏంజిల్స్, యునైటెడ్ స్టేట్స్‌లో నటి పూజా బేడీ -వ్యాపారవేత్త ఫర్హాన్ ఇబ్రహీం ఫర్నిచర్‌వాలా దంపతులకు జన్మించింది. ఆ సమయంలో ఆమె తల్లి తన కుటుంబంతో యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నారు. కానీ కాలగమనంలో తల్లిదండ్రులు విడిపోవడంతో ఆలయ చాలా ఇబ్బందిని ఎదుర్కొంది. తర్వాత తన తల్లి పూజా భేఢితో కలిసి ఆలయ ముంబైకి వచ్చేసింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com